



Truth of News

RNI NO : APTEL/25/A0239

# సూర్య వాస్తవం

http://www.suryavastavam.in

చీఫ్ ఎడిటర్ : మొఘల్ ఇర్షాద్ బేగ్

IRS PUBLICATIONS
irspublications12@gmail.com

సంపుటి: 01 | చిత్తూరు | సంచిక : 115 | మంగళవారం 30 సెప్టెంబర్ 2025 | పేజీలు : 08 | వెల రూ.6.50

Circulated from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi

## డిసెంబర్‌లో భారత్‌కు పుతిన్

**న్యూఢిల్లీ- సూర్య వాస్తవం, సెప్టెంబర్ 29:** అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాల ఒత్తిడిలోనూ తమ నుంచి భారత్ చమురు కొనుగోళ్లు కొనసాగించడాన్ని రష్యా సమర్థించింది. ఈ విషయంలో భారత్ ఆత్మాభిమానాన్ని ప్రశంసించిన రష్యా.. ఇరు దేశాల మధ్య సుదీర్ఘకాలంగా సాగుతోన్న భాగస్వామ్యానికి ఎటువంటి ముప్పులేదని తేల్చిచెప్పింది. ఈ మేరకు న్యూయార్క్‌లో జరుగుతోన్న ఐక్యరాజ్యసమితి సాధారణ సభ సమావేశానికి హాజరైన రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లావ్రోవ్ భారతీయ మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా భారత ఇంధన ఎంపికలపై విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ చేసిన వ్యాఖ్యలకు లావ్రోవ్ మద్దతు తెలిపారుఅంతకు ముందు ఐరాస వేదికపై భారత గ్లోబల్ విజన్ 'ఆత్మనిర్భరత, ఆత్మరక్షణ, ఆత్మవిశ్వాసం' అని జైశంకర్ వివరించారు. 'అమెరికా తన



చమురును మాకు అమ్మాలనుకుంటోంది. దాని షరతులపై చర్చించడానికి మేము సిద్ధంగా ఉన్నాం...

- మిగతా 2లో..

## కరూర్‌పై కమిటీ



**చెన్నై- సూర్య వాస్తవం, సెప్టెంబర్ 29:** తమిళనాడులోని కరూర్ లో నటుడు విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కళగం (టీవీకే) పార్టీ ర్యాలీలో జరిగిన ఘోర తొక్కిసలాట ఘటనపై ఎన్డీయే దృష్టి సారించింది. ఈ దుర్ఘటనకు దారితీసిన పరిస్థితులు, వాస్తవాలను వెలికితీసేందుకు 8 మంది ఎంపీలతో కూడిన ఉన్నతస్థాయి నిజ నిర్ధారణ కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీకి ప్రముఖ నటి, బీజేపీ ఎంపీ హేమమాలిని నాయకత్వం వహించనున్నారు. ఈ మేరకు బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా సోమవారం ఈ కమిటీని ప్రకటించారు. ఈ బృందంలో మిత్రపక్షాలైన టీడీపీ, శివసేన పార్టీల ఎంపీలకు కూడా స్థానం కల్పించారు. టీడీపీ తరఫున ఎంపీ పుట్టా మహేశ్ యాదవ్, శివసేన నుంచి శ్రీకాంత్ షిండే సభ్యులుగా వ్యవహరించనున్నారు.

- మిగతా 2లో..



## త్వరలో టీడీపీ కమిటీలు

**గుంటూరు- సూర్య వాస్తవం, సెప్టెంబర్ 29:** టీడీపీ రాష్ట్ర కమిటీ ఎలా ఉండబోతోంది.. ఎవరెవరికి ఈ సారి అవకాశాలు ఉంటాయి.. టీడీపీ జాతీయ అధ్యక్షుడు సీఎం చంద్రబాబు త్వరలో టీడీపీ స్టేట్ కమిటీ ఏర్పాటు జరుగుతుందని స్పష్టత ఇవ్వడంతో పార్టీ వర్గాల్లో చర్చ మొదలయింది.. ఆ దిశగా ఇప్పటికే పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో సమావేశాలు ముగిసాయి. అసలు తెలుగుదేశం పార్టీలో సంస్థాగత మార్పులు ఎలా ఉండబోతున్నాయి? టీడీపీలో సంస్థాగత మార్పులపై చర్చ. తెలుగుదేశం పార్టీలో సంస్థాగత మార్పులు.. క్రియాశీల పదవులు, మిగిలిన నామినేటెడ్ పదవుల భర్తీకి సంబంధించి చర్చ జరుగుతోంది.

- మిగతా 2లో..

## ముగ్గురు మావోయిస్టుల ఎన్‌కౌంటర్

**- మృతుల్లో ఒకరు మహిళా మావోయిస్టు**



**ఛత్తీస్‌గఢ్- సూర్య వాస్తవం, సెప్టెంబర్ 29:** ఛత్తీస్‌గఢ్ అడవుల్లో ఘటన ఒక మహిళా మావోయిస్టు సహా ముగ్గురు మావోయిస్టులను భద్రతా దళాలు ఎన్‌కౌంటర్ చేశాయి. ఛత్తీసగఢ్‌లోని అడవుల్లో ఆదివారం జరిగిందీ ఎన్‌కౌంటర్. విశ్వసనీయ సమాచారం మేరకు కాంకేర్, గరియాబంద్ జిల్లాల సరిహద్దులోని చింద్‌ఖడక్ గ్రామ సమీప కొండలపై మావోయిస్టులు ఉన్నారని కాంకేర్ ఎస్పీ ఇందిరా

- మిగతా 2లో..

# లోకల్ పోరు షురూ

**- మూడు విడతల్లో పంచాయతీలు**
**- రెండు విడతల్లో ఎంపీటీసీ, జడ్పీటీసీలు**



**హైదరాబాద్-సూర్య వాస్తవం, సెప్టెంబర్ 29:** తెలంగాణలో స్థానిక ఎన్నికల నగారా మోగింది. రాష్ట్ర ఎన్నికల సంఘం స్థానిక సంస్థల ఎన్నికలకు షెడ్యూల్ విడుదల చేసింది. పంచాయతీరాజ్‌శాఖ నుంచి రిజర్వేషన్ల సమాచారం అందడంతో ఎన్నికల నిర్వహణకు మార్గం సుగమం అయింది. హైకోర్టు ఆదేశాలతో ఎన్నికలకు న్యాయపరమైన ఆటంకాలు లేకుండా విస్తృతస్థాయిలో చర్చించిన తరువాత సోమవారం నాడు ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసింది. 31 జిల్లాలు, 565 మండలాలలో ఎన్నికలు నిర్వహిస్తామని తెలంగాణ ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని తెలిపారు. 5749 ఎంపీటీసీ, 565 జడ్పీజీసీ స్థానాలకు ఎన్నికలు నిర్వహిస్తామన్నారు. ఎంపీటీసీలకు 15302 , 31 వేల 377 పోలింగ్ బూత్ లు ఏర్పాటు, 12733 గ్రామ సర్పంచ్ స్థానాలకు ఎన్నికలు నిర్వహణకు షెడ్యూల్ విడుదల చేశారు.

### తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదల

**ముఖ్యమైన తేదీలివే**

**3 విడతల్లో పంచాయతీ ఎన్నికలు**

గ్రామ పంచాయతీలకు ఫేజ్ 1 అక్టోబర్ 17న నామినేషన్లు ప్రారంభం కాగా, ఎన్నికలు అక్టోబర్ 31న జరగనున్నాయి. అదే రోజు ఓట్లు లెక్కించి ఫలితాలు వెల్లడించనున్నారు. రెండో ఫేజ్ 21న నామినేషన్లు ప్రారంభం కాగా, నవంబర్ 4న ఎన్నికలు నిర్వహించి అదే రోజు ఫలితాలు వెల్లడిస్తారు. మూడో ఫేజ్ అక్టోబర్ 25న నామినేషన్లు మొదలుకాగా, నవంబర్ 8న ఎన్నికలు నిర్వహించి, ఓట్లు లెక్కించి ఫలితాలు వెల్లడించనున్నారు. నవంబర్ 11న ఎన్నికల ప్రక్రియ ముగియనుందని ఈసీ తెలిపారు.

- మిగతా 2లో..

### అక్టోబర్ 9న ఎన్నికల నోటిఫికేషన్

రెండు విడతల్లో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు నిర్వహించనున్నారు. అదే విధంగా మూడు విడతల్లో సర్పంచ్ ఎన్నికలు నిర్వహించనున్నామని ఎన్నికల కమిషనర్ తెలిపారు. మొదట ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు నిర్వహించి.. ఆ తర్వాత వార్డులు, సర్పంచ్ ఎన్నికలు నిర్వహించనున్నారు. అక్టోబర్ 9వ తేదీ నుంచి ఎన్నికల ప్రక్రియ మొదలవుతుంది. అదేరోజు నామినేషన్లు ప్రారంభం అవుతాయని ఈసీ తెలిపారు. మొత్తం 5 ఫేజ్ లుగా ఎన్నికలు జరుగుతాయి. అక్టోబర్ 23న ఎన్నికలు, రెండో ఫేజ్ 27న ఎన్నికలు నిర్వహించనున్నారు.

## ఏపీ లిక్కర్ కేసులో ఎంపీ మిథున్ రెడ్డికి బెయిల్



**విజయవాడ-సూర్య వాస్తవం, సెప్టెంబర్ 29:** లిక్కర్ కేసులో ఎంపి మిథున్ రెడ్డికి ఏసీబీ కోర్టు బెయిల్ మంజూరు చేసింది. షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది.

- మిగతా 2లో..

## బాలకృష్ణతో డ్యామేజ్..

**- చిరంజీవితో చంద్రబాబు భేటీ!**

**హైదరాబాద్-సూర్య వాస్తవం, సెప్టెంబర్ 29:** ఇటీవల ఏపీలో జరిగిన రాజకీయ పరిణామాలతో పరిస్థితి మారింది. ముఖ్యంగా శాసనసభలో నందమూరి బాలకృష్ణ చేసిన వ్యాఖ్యలతో కలకలం రేగింది. ఈ ఎపిసోడ్ మొత్తాన్ని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తనకు అనుకూలంగా మార్చుకుంటుంది. ఎప్పటి వరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీపై సినీ పరిశ్రమకు ఉన్న అభిప్రాయాన్ని మార్చే ప్రయత్నం జరుగుతోంది. మరోవైపు కుల రాజకీయాన్ని తెరపైకి తెస్తోంది. ఈ క్రమంలో ఏపీ సీఎం చంద్రబాబు రంగంలోకి దిగారు. ఇప్పటికే ఈ ఘటనపై అసహనం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ఈ వివాదానికి కారణమైన వ్యాఖ్యలు చేసిన బిజెపి ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ స్పందించారు. తన వ్యాఖ్యలతోనే అపార్థాలు చోటుచేసుకున్నాయని.. వాటిని రికార్డుల నుంచి తొలగించాలని డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజును కోరారు.

- మిగతా 2లో..

సూర్య వాస్తవం దినపత్రికలోని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి

## దుర్గ గుడిలో మూలా నక్షత్రం పూజలు




**విజయవాడ- సూర్య వాస్తవం, సెప్టెంబర్ 29:** బెజవాడ దుర్గ గుడి లో మూలా నక్షత్ర పూజలు ప్రారంభం అయ్యాయి. ఇంద్రకీలాద్రిపై నిన్న అర్ధరాత్రి నుండి సరస్వతీదేవిగా దుర్గమ్మ దర్శనం ఇస్తున్నారు. చేతిలో బంగారు వీణతో భక్తులకు చదువుల తల్లిగా సాక్షాత్కారం ఇస్తున్న అమ్మవారి దర్శనం కోసం భక్తులు పోటెత్తుతున్నారు. అమ్మవారి జన్మ నక్షత్రమైన మూలా నక్షత్రానికి దసరా శరన్నవరాత్రులలో ఎంతో విశిష్టత ఉంది.

- మిగతా 2లో..

# టమాటా రైతుల కన్నీరు

**కర్నూలు- సూర్య వాస్తవం, సెప్టెంబర్ 29:** దసరాసమీపిస్తోంది. కూరగాయలతో పాటు నిత్యవసరాల అమ్మకాలు పెరిగాయి. వాటి ధరలు చూస్తుంటే మాత్రం మండిపోతున్నాయి. ముఖ్యంగా టమాటా ధర పాతిక రూపాయల కు పైగానే ఉంది. కానీ ఏపీలో ఆ ప్రాంతాల్లో మాత్రం కిలో 50 పైసలకే దొరుకుతుంది. రూపాయి ఇస్తామంటే రైతులు ఎగబడి ముందుకు వచ్చి అమ్ముతున్నారు. అయితే ధరల స్థిరీకరణ లేకపోవడం, యంత్రాంగం ముందు చూపు లేకపోవడం వంటి కారణాలతో పంట లభ్యమయ్యే చోట తక్కువ ధర పలుకుతోంది. ఇతర ప్రాంతాల్లో మాత్రం అందనంత దూరంలో ఉంది. దీంతో టమాటా రైతు పడుతున్న బాధ అంతా ఇంతా కాదు.ఏపీలో టమాటా పంటకు పెట్టింది పేరు కర్నూలు జిల్లా. జిల్లా వ్యాప్తంగా విరివిగా పండుతుంది టమాట. ప్రస్తుతం పంట అందుబాటులోకి



వచ్చింది. దిగుబడి బాగా ఉంది. కానీ ధర మాత్రం పూర్తిగా పడిపోయింది. కొనుగోలు చేసేందుకు వ్యాపారులు ఆసక్తి చూపలేదు.

అయితే ధర విషయంలో చేదు అనుభవం ఎదురు కావడంతో రైతులు తీవ్ర ఆగ్రహానికి గురవుతున్నారు. మార్కెట్లో పోసి నిరసన వ్యక్తం చేస్తున్నారు. టమాటా విక్రయాలు జరపకుండానే ఆరుగాళం కష్టపడే రైతుకు శ్రమకు తగ్గ ఫలితం రావడం లేదు.

పెట్టుబడులు కూడా తిరిగి రావడం లేదు. ఈ క్రమంలో పంటలు పండించి అప్పుల పాలవుతున్నారు. రాష్ట్రంలో ఇతర ప్రాంతాల్లో కిలో టమాట పాతిక రూపాయల పై మాటే. కానీ కర్నూలు జిల్లాలో(రైతులు వద్ద టమాటా రూపాయికి కూడా అడగడం లేదు. ఇలా ధరల స్థిరీకరణ లేకపోవడంతో నష్టపోవడం రైతుల వంతు అవుతోంది. కనీసం గ్రామం నుంచి మార్కెట్ కు తీసుకొచ్చేందుకు రవాణా ఖర్చులు కూడా రావడం లేదు. అటువంటప్పుడు పంట సేకరణ ఎందుకు చేయాలని కొందరు.. తెచ్చిన పంటను రహదారుల పక్కనే పారేస్తున్నారు మరి కొందరు. మార్కెట్కు తీసుకువచ్చినవారు వ్యాపారులు తక్కువ ధరకు అడుగుతుండడంతో.. తీవ్ర ఆవేదనకు లోనవుతున్నారు. మార్కెట్లో టమాటా పారబోసి నిరసన తెలుపుతున్నారు.

# డిసెంబర్‌లో భారత్‌కు పుతిన్

(మొదటిపేజీ తరువాయి)

కానీ రష్యా లేదా ఇతర దేశాల నుంచి ఆయిల్ కొనుగోలు చేసే విషయానికి వస్తే, అది మా స్వంత వ్యవహారం. దీనికి భారత్-అమెరికా అజెండాతో ఎటువంటి సంబంధం లేదు' అని కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్ స్పష్టం చేశారు. ఈ ప్రకటనను లావ్రోవ్ ప్రశంసించారు. ఈ క్రమంలో భారత్ తన భాగస్వామ్యాలను స్వయంగా నిర్ణయించుకుంటుందని ఉద్ఘాటించారు. 'రష్యా-భారత్ బంధానికి ఎటువంటి ముప్పులేదు.. ఎవరైనా అలాంటి చర్యలకు దిగితే భారత్ తన భాగస్వాములను తానే ఎన్నుకుంటుందని ఆ దేశ ప్రధాని నరేంద్ర మోదీ ఇప్పటికే బహిరంగంగా ప్రకటించారు' అని ఆయన పేర్కొన్నారు.'అమెరికా-భారత్ మధ్య ద్వైపాక్షిక వాణిజ్యాన్ని ఎలా అభివృద్ధి చేయాలో వాషింగ్టన్ ఏవైనా ప్రతిపాదనలు చేస్తే షరతులపై చర్చించడానికి భారత్ సిద్ధంగా ఉంది. కానీ వాణిజ్యం, పెట్టుబడులు, ఆర్థిక, సైనిక, సాంకేతికత లేదా ఇతర సంబంధాలు వేరే దేశాలతో ఉంటే వాటి గురించి చర్చలు భారత్ ఆయా దేశాలతోనే జరుపుతుంది' అని లావ్రోవ్ స్పష్టం చేశారు.అలాగే, ఈ ఏడాది డిసెంబరులో అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ భారత్ పర్యటనకు సిద్ధమవుతున్నారని తెలిపారు. ఇరు దేశాల మధ్య విస్తృత ద్వైపాక్షిక అజెండా ఉందని పేర్కొన్నారు. వాణిజ్యం, సైనిక, టెక్నాలజీ, ఏఐ వంటి కీలకమైన రంగాల్లో సన్నిహిత సంబంధాలు ఉన్నాయని వివరించారు. సాధారణ దౌత్య చర్చల్లో భాగంగా భారత్ విదేశాంగ మంత్రి జైశంకర్ రష్యాలో పర్యటించే అవకాశం ఉందని, తాను కూడా భారత్‌లో పర్యటిస్తానని లావ్రోవ్ వెల్లడించారు.వాణిజ్యం, ఇంధన సంబంధిత అంశాల్లో భారత్ చర్యల్లో తాము జోక్యం చేసుకోమని లవ్రోవ్ స్పష్టం చేశారు. వీటిపై స్వయంగా నిర్ణయాలు తీసుకొనే సామర్థ్యం ఆ దేశానికి ఉందన్నారు. చమురు వాణిజ్య విధానాలపై భారత వైఖరిని ఆయన కొనియాడారు. ఈ సందర్భంగా చమురు కొనుగోళ్లపై ఇంతకుముందు జైశంకర్ పేర్కొన్న విషయాలను లవ్రోవ్ మరోసారి ప్రస్తావించారు. అమెరికా తన చమురును అమ్మాలనుకుంటే.. దీనికి సంబంధించిన నిబంధనలపై చర్చించేందుకు సిద్ధంగా ఉన్నామని జైశంకర్ పేర్కొన్నట్లు తెలిపారు. కానీ, యూఎస్‌తో కాకుండా రష్యా లేదా ఇతర దేశాలతో వాణిజ్యం కొనసాగించడం అనేది తమ సొంత విషయమని ఆయన తెలిపినట్లు వెల్లడించారు. దీనిని ఉదహరిస్తూ భారత్‌కు ఆత్మగౌరవం ఉందని లావ్రోవ్ వ్యాఖ్యానించారు.

# కరూర్‌పై కమిటీ

(మొదటిపేజీ తరువాయి)

వీరితో పాటు కేంద్ర మాజీ మంత్రి అనురాగ్ ఠాకూర్, తేజస్వి సూర్య, బ్రిజ్ లాల్, అపరాజిత సారంగి, రేఖా శర్మ వంటి బీజేపీకి చెందిన సీనియర్ ఎంపీలు కూడా ఈ కమిటీలో ఉన్నారుఇటీవల కరూర్ లో జరిగిన విజయ్ సభకు భారీగా జనం తరలిరావడంతో తొక్కిసలాట జరిగి, సుమారు 40 మంది ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. ఈ ఘటన తమిళనాడు రాజకీయాల్లో తీవ్ర దుమారం రేపింది. ఈ నేపథ్యంలో, ఎన్డీయే ఏర్పాటు చేసిన ఈ బృందం త్వరలోనే కరూర్ లో పర్యటించనుంది. క్షేత్రస్థాయిలో పర్యటించి, బాధితులు, స్థానిక అధికారులతో మాట్లాడి సమగ్ర వివరాలు సేకరించి, కేంద్ర ప్రభుత్వానికి నివేదికను అందజేయనుంది.

# త్వరలో టీడీపీ కమిటీలు

(మొదటిపేజీ తరువాయి)

ఈ నెలాఖరులోగా మరికొన్ని నామినేటెడ్ పదవులు భర్తీ అయ్యే అవకాశం ఉంది.. దీంతో పాటు త్వరలో జిల్లా కమిటీలను పూర్తి చేసి ఆ తర్వాత రాష్ట్ర టీడీపీ కార్యవర్గం ఏర్పాటుపై దృష్టి పెట్టనుంది టీడీపీ అధిష్టానం.. ఆ క్రమంలో రాష్ట్ర టీడీపీ కమిటీకి సంబంధించి పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. జిల్లా కమిటీలు పూర్తి చేసి వెంటనే స్టేట్ కమిటీలపై దృష్టి పెట్టనున్నారు. యువత, మహిళలకు ఎక్కువగా అవకాశాలు వచ్చే పరిస్థితి కనిపిస్తోంది.. యువతను బాగా ఎంకరేజ్ చెయ్యాలనే అలోచనలో పార్టీ అధిష్టానం ఉందంట. అందులో భాగంగానే కొన్ని కీలక నిర్ణయాల దిశగా అడుగులు వేస్తోందంట.. ఎన్నికల సమయంలో పార్టీకి సేవలు అందించిన వారికి , టికెట్లు రానివారు.. అదే విధంగా మహిళలకు ఈసారి కమిటీల్లో ప్రాధాన్యత దక్కనుంది. కార్యకర్తలుగా కెరీర్ ప్రారంభించి పార్టీని అంటి పెట్టుకుని ఉన్న నేతలకు అవకాశాలు రానున్నాయి. సీఎం చంద్రబాబు కూడా ఇదే అంశాన్ని నేతలకు చెబుతున్నారు. పార్టీతో పాటు నామినేటెడ్ పదవులు ఆశిస్తున్న వారి గురించి ఆరా. పార్టీ పదవులు తీసుకోడానికి ఎవరెవరు సుముఖత వ్యక్తం చేస్తున్నారు? ఎవరు నామినేటెడ్ పదవులు అడుగుతున్నారనే అంశంపై కూడా హైకమాండ్ స్పష్టత తీసుకుంటోంది. జిల్లాల వారీగా కమిటీలు ఏర్పాటు జరిగిన తర్వాత రాష్ట్ర కమిటీపై దృష్టి పెట్టనున్నారు. కొంతమంది నామినేటెడ్ పదవులు కోరుకుంటున్నారు, పార్టీ పదవులు నిర్వహించేందుకు అంత సుముఖంగా లేరు. వీరిని కూడా దృష్టిలో పెట్టుకుని కొన్ని నిర్ణయాలు తీసుకోనున్నారు. ఆ దిశగా జిల్లాల వారీగా యువ నేతలు, మహిళా నేతల లిస్ట్ రెడీ అవుతోందంట. పార్టీని, ప్రభుత్వాన్ని సమన్వయం చేసుకోవాలని సూచనలు. ఇదే విధంగా పార్టీని ప్రభుత్వాన్ని సమన్వయం చేసుకుని ముందుకు వెళ్లాలని సీఎం పదే పదే చెబుతున్నారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు పార్టీ పరంగా ముందుకు తీసుకు వెళ్లాలనే విధంగా నేతలకు సూచనలు ఇస్తున్నారు.. పార్టీకి సంబంధించిన కార్యక్రమాల్లో పాల్గొనాలని నేతలకు చెబుతున్నారు. జిల్లా కమిటీ అయినా రాష్ట్ర కమిటీ అయినా ఇదే రకమైన సూచనలతో ఏర్పాటు జరగనుంది.. త్వరలోనే అన్ని కమిటీలు పూర్తి చెయ్యాలనే ఆలోచనలో టీడీపీ అధిష్టానం ఉందంట.

# ఏపీ లిక్కర్ కేసులో ఎంపీ మిథున్ రెడ్డికి బెయిల్

(మొదటిపేజీ తరువాయి)

రూ. 2 లక్షలతో రెండు ష్యూరిటీలు ఇవ్వాలని ఆదేశించింది. వారంలో రెండుసార్లు సంతకాలు చేయాలని ఆదేశిచంఇంది. లిక్కర్ కేసులో ఏ-4గా ఉన్న ఎంపీ మిథున్ రెడ్డి, 71 రోజులుగా రాజమండ్రి జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్నారు. మంగళవారం జైలు నుంచి మిథున్ రెడ్డి విడుదలయ్యే అవకాశం వుంది.

# ముగ్గురు మావోయిస్టుల ఎన్‌కౌంటర్

(మొదటిపేజీ తరువాయి)

కల్యాణ్‌కు సమాచారం అందింది. దీంతో డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్స్(డీఆర్‌జీ), సరిహద్దు భద్రతా దళం(బీఎ?సఎఫ్), కోబ్రా, ఎస్టీఎఫ్ బలగాలను ఆ కొండ వద్దకు పంపించారు. వీరికి మావోయిస్టులు తారసపడటంతో ఎదురు కాల్పులు జరిగాయి. మృతులను సీతానది ఏరియా కమిటీ కార్యదర్శి సర్వన్ మడ్కం అలియాస్ విశ్వనాథ్, నగిరి ఏరియా కమిటీ సభ్యుడు రాజేశ్ అలియాస్ రాకేశ్ హేమ్లా, మెయిన్‌పూర్-నువాపాడ రక్షణ బృందం సభ్యురాలు బసంతి కుంజాం అలియాస్ హిడ్మేగా గుర్తించారు. ఘటనా స్థలంలో పలు ఆయుధాలను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. మృతులు ముగ్గురిపై మొత్తంగా రూ.14 లక్షల రివార్డు ఉందని బస్తర్ రేంజ్ ఐజీ సుందరరాజ్ చెప్పారు. తప్పించుకున్న మావోయిస్టుల కోసం కూంబింగ్ కొనసాగుతోందన్నారు. ఛత్తీ?సగఢ్‌లో ఈ ఏడాది ఇప్పటివరకు జరిగిన ఎన్‌కౌంటర్లలో 252 మంది మావోయిస్టులు మృతి చెందారని, వీరిలో 223 మంది కాంకేర్ జిల్లాతో సహా బస్తర్ డివిజన్‌లో జరిగిన ఎన్‌కౌంటర్లలో చనిపోయారని పేర్కొన్నారు. కాగా, యాంటీ నక్సల్స్ ఆపరేషన్‌లో భాగంగా ఆదివారం కేంద్ర బలగాలు తెలంగాణలోని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మీదుగా పూజారి కాంకేర్ అడవుల్లోకి ప్రవేశించాయి.

# బాలకృష్ణతో డ్యామేజ్..

(మొదటిపేజీ తరువాయి)

మరోవైపు చిరంజీవితో మాట్లాడేందుకు కొందరు ప్రముఖులు సైతం రంగంలోకి దిగినట్లు ప్రచారం జరిగింది. ఇప్పుడు మరో అడుగు ముందుకేసి ఏపీ సీఎం చంద్రబాబు మెగాస్టార్ చిరంజీవితో సమావేశం అవుతారని తెలుస్తోంది.సాధారణంగా నందమూరి బాలకృష్ణ అసెంబ్లీకి హాజరు కారు. చాలా అరుదుగా వస్తారు. అటువంటిది వచ్చి రాగానే ఈ అంశం పై మాట్లాడుతూ రచ్చ చేశారు. అయితే వాస్తవానికి నందమూరి బాలకృష్ణ స్పందనలో తప్పులేదు. కానీ చిరంజీవి ప్రస్తావన తీసుకొచ్చి.. అప్పట్లో ఎవరూ గట్టిగా అడగలేదని అనేసరికి చిరంజీవి స్పందించాల్సి వచ్చింది. తన కోరిక మేరకు మాత్రమే అప్పట్లో టిక్కెట్ ధరల పెంపునకు వైసీపీ ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని మాత్రమే చెప్పారు. అయితే అది మొదలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ.. అప్పట్లో చిరంజీవి విషయంలో జగన్మోహన్ రెడ్డి సోదర భావంతో మెలిగేవారని.. సినీ పరిశ్రమకు చాలా రకాల సహాయం చేశారని ప్రచారం చేయడం ప్రారంభించింది. అదే సమయంలో కూటమి పార్టీలో కీలక భాగస్వామిగా ఉన్న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పూర్తి ఇరకాటంలో పడ్డారు. ఇటువంటి విషయాల్లో దూకుడుగా స్పందించే ఎమ్మెల్సీ నాగబాబు సైతం సైలెంట్ అయ్యారు. అయితే ఈ మొత్తం పరిస్థితిని తమకు అనుకూలంగా మార్చుకోవాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ భావిస్తోంది. అందుకే చంద్రబాబు రంగంలోకి దిగనున్నారు. నేరుగా మెగాస్టార్ చిరంజీవితో సమావేశం అయి ఈ వివాదానికి ఫుల్ స్టాప్ పెట్టనున్నారు.కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత చాలా సార్లు చంద్రబాబును కలిశారు చిరంజీవి. వివిధ వేదికల వద్ద కలిసినప్పుడు ఈ ఇద్దరూ పరస్పరం గౌరవించుకున్నారు. చిరంజీవిని చంద్రబాబు ఎక్కువగా అభిమానించారు. అదే సమయంలో చిరంజీవి సైతం చంద్రబాబును చాలా గౌరవభావంతో చూసేవారు. మరోవైపు తన సోదరుడు పవన్ కళ్యాణ్ కూటమిలో కీలక భాగస్వామి కావడంతో చిరంజీవి సైతం చాలా బాధ్యతగా మెలిగేవారు. అందుకే ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరయ్యారు. అయితే ప్రస్తుతం ఇండస్ట్రీకి పెద్దదిక్కుగా ఉన్నారు చిరంజీవి. ఈ క్రమంలో రెండు రాష్ట్రాల ప్రభుత్వాలతో నిత్యం మాట్లాడుతూ ఉండేవారు. పరిశ్రమలో ఉన్న పరిస్థితులకు అనుగుణంగా నడుచుకునేవారు. ఈ క్రమంలోనే చిన్న చిన్న తప్పిదాలు జరిగాయి. అయితే పరిశ్రమ కోణంలో నందమూరి బాలకృష్ణ మాట్లాడారు. కానీ ఆయన వ్యాఖ్యలు ఇప్పుడు రాజకీయంగా కూటమికి డ్యామేజ్ చేస్తున్నాయి. అందుకే దిద్దుబాటు చర్యల్లో భాగంగా చంద్రబాబు నేరుగా రంగంలోకి దిగుతారని తెలుస్తోంది. మెగాస్టార్ చిరంజీవితో సమావేశంతో ఈ వివాదానికి ఫుల్ స్టాప్ పెట్టే ప్రయత్నాలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. మరి ఇందులో ఎంత వాస్తవం ఉందో చూడాలి.

**కామినేని శ్రీనివాస్ వ్యాఖ్యలతో..**

వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం సినీ పరిశ్రమను సైతం ఇబ్బంది పెట్టిందని సభలో వ్యాఖ్యానించారు కామినేని శ్రీనివాస్. అప్పట్లో టిక్కెట్ ధర పెంపు అనేది మెగాస్టార్ చిరంజీవి గట్టిగానే అడిగితేనే జగన్ ఒప్పుకున్నట్లు కామినేని ప్రకటించారు. దానికి కౌంటర్ ఇచ్చారు నందమూరి బాలకృష్ణ. అప్పట్లో జరిగింది ఇది అంటూ చెప్పే క్రమంలో.. చిరంజీవి గట్టిగా అడిగితే జగన్ స్పందించారనేది తప్పు అని.. అప్పట్లో ఎవరు గట్టిగా అడగలేదని.. పైగా చిరంజీవికి అవమానం జరిగిందని చెప్పుకొచ్చారు బాలకృష్ణ. అయితే తన పేరు ప్రస్తావనకు తీసుకురావడంతో చిరంజీవి విదేశాల నుంచి స్పందించారు. నాడు ఏం జరిగింది అనే దానిపై ప్రకటనలో పేర్కొన్నారు. అప్పట్లో సినీ ప్రముఖుల విన్నపం మేరకు మాత్రమే తాను జగన్మోహన్ రెడ్డిని అందరినీ తీసుకెళ్లి కలిశానని.. దాని ఫలితమే వాల్తేరు వీరయ్య, వీరసింహారెడ్డి లాంటి సినిమాలకు టిక్కెట్ల ధర పెంపు అనుమతి అంటూ చెబుతూ ముగించారు.అప్పటినుంచి వివాదం చినికి చినికి గాలి వానలా మారి.. చిరంజీవికి బాలకృష్ణ క్షమాపణ చెప్పాలన్న స్థితికి చేరుకుంది. అయితే దీనిని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రచార అస్త్రంగా మార్చుకుంది. అప్పట్లో సినీ పరిశ్రమకు వ్యతిరేకంగా జగన్మోహన్ రెడ్డిని చెప్పుకొచ్చారని.. ఆ ప్రచారంలో ఎంత మాత్రం నిజం లేదని.. ఇదంతా టీడీపీ కూటమి పని అని తేల్చి చెప్పే ప్రయత్నం చేసింది. చిరంజీవిని టార్గెట్ చేసుకున్న బాలకృష్ణ క్షమాపణ చెప్పాల్సిందేనని చెప్పింది. చిరంజీవి పట్ల జగన్మోహన్ రెడ్డి తన అభిమానాన్ని చాటుకుంటూ వచ్చారని గుర్తుచేసింది. తద్వారా కూటమిలో విచ్ఛిన్నం తేవాలని చూసింది. సామాజిక రంగు కూడా దీనికి పులుముకుంది. దీంతో సీఎం చంద్రబాబు సైతం అసహనం వ్యక్తం చేసినట్లు ప్రచారం నడిచింది. అయితే ఇంతటి వివాదానికి కారణమైన కామినేని శ్రీనివాస్ తన వ్యాఖ్యలను ఉపసంహరించుకున్నట్లు.. అపార్థాలకు కారణమైన ఈ ఘటనకు సంబంధించిన వీడియోలను రికార్డుల నుంచి తొలగించాలని విజ్ఞప్తి చేయడం విశేషం. దీంతో ఈ వివాదానికి కొంతవరకు ఎండ్ కార్డు పడినట్టే.

# దుర్గ గుడిలో మూలా నక్షత్రం పూజలు

(మొదటిపేజీ తరువాయి)

తెలుపు రంగు చీరలో బంగారు వీణ, దండ, కమండలం ధరించి అభయముద్రతో సరస్వతీ దేవిగా భక్తులను అనుగ్రహించే దుర్గామాతను దర్శించుకునేందుకు ఈ రోజున భక్తులు పోటెత్తుతారు. నవరాత్రులలో మూలా నక్షత్ర రోజు, దసరా(దుర్గాష్టమి ),విజయదశమి చాలా ముఖ్యమైనవి. మూలా నక్షత్రం రోజున దుర్గగుడిలో అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించడం రాష్ట్ర ముఖ్యమంత్రి కి అనవాయితీ గా వస్తోంది. అందులో భాగంగా ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ రోజు మధ్యాహ్నం 3:30కు అమ్మవారికి స్వయంగా పట్టు వస్త్రాలు సమర్పించారు. సంప్రదాయ వస్త్రధారణలో, సతీసమేతంగా ఆలయానికి చేరుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, కొల్లు రవీంద్ర, ఆలయ అధికారులు ఘన స్వాగతం పలికారు. అనంతరం సీఎం నేరుగా అమ్మవారి గర్భగుడికి వెళ్లి దర్శనం చేసుకున్నారు. ప్రభుత్వం తరఫున పట్టువస్త్రాలతో పాటు పసుపు, కుంకుమ, పూలు, పండ్లు, గాజులను కూడా ఆయన అమ్మవారికి అర్పించారు. ఆలయ అర్చకులు ముఖ్యమంత్రి చంద్రబాబు, నారా భువనేశ్వరి దంపతులకు శాస్త్రోక్తంగా వేదాశీర్వచనం పలికారు. దర్శనానంతరం వారికి తీర్థప్రసాదాలు, అమ్మవారి చిత్రపటం అందజేశారు. ముఖ్యమంత్రి రాకతో ఇంద్రకీలాద్రిపై కోలాహలం నెలకొంది.విజయవాడ నగర పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు మాట్లాడుతూ.... ఎన్నడూ లేని విధంగా అమ్మవారి దర్శనానికి భక్తులు విచ్చేస్తున్నారని తెలిపారు. సహజంగా రోజుకు 70 నుంచి 80000 ఉండే భక్తుల సంఖ్య ఇప్పుడు లక్ష దాటిందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న స్త్రీ శక్తి పథకం, విజయవాడ ఉత్సవ్ కార్యక్రమం దీనికి కారణం కావచ్చు అని అన్నారు. 36 కంపార్ట్మెంట్ లన్నీ భక్తులతో నిండినట్లు చెప్పారు. పెరిగిన భక్తుల రద్దీ నేపథ్యంలో అదనంగా ఏపీ ఎస్పీ ప్లటూన్లను రప్పిస్తున్నామని, రోప్ పార్టీలు అందుబాటులో ఉంచుతున్నామని తెలిపారు. మొత్తం భక్తులలో విఐపి ల సంఖ్య రెండు శాతం మాత్రమేనని చెప్పారు. సోమవారం విఐపి పాసులు జారీ చేయడం లేదని చెప్పారు. భారీ వాహనాలు నగరంలోకి ప్రవేశించకుండా రేపు ట్రాఫిక్ ను మళ్లిస్తున్నట్టు చెప్పారు.దుర్గగుడి ఈవో శీనా నాయక్ మాట్లాడుతూ.. సోమవారం రెండు లక్షల మంది అమ్మవారిని దర్శించుకునే అవకాశం ఉందని చెప్పారు. కుంకుమార్చన, శ్రీ చక్ర నవార్చన వంటి ప్రత్యేక పూజలు చేయించుకునేవారి కోసం భవాని ఘాట్, గాంధీ మ్యూజియం నుంచి వాహనాలు ఏర్పాటు చేశామని తెలిపారు. ఉదయం 7 నుంచి 8 మధ్య ఆ వాహనాలలోనే దేవస్థానానికి రావాలని, ఇతర వాహనాలను అనుమతించమని చెప్పారు. భక్తులకు కోరినన్ని లడ్డూలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

**కృష్ణా నదిలో స్నానాలు వద్దు : ప్రభుత్వ అధికారుల సూచన**

భారీ వర్షాల దృష్ట్యా కృష్ణా నదికి వరద ఉధృతి పెరిగిందని, రెండవ నంబర్ ప్రమాద హెచ్చరిక జారీ చేశామని అధికారులు తెలిపారు. భక్తులు అప్రమత్తంగా ఉండాలని, గుడి దర్శనానికి వచ్చి స్నానానికి నదిలో దిగడం వంటివి చేయవద్దని తెలిపారు.

# లోకల్ పోరు షురూ

(మొదటిపేజీ తరువాయి)

ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల షెడ్యూల్ - ఫేజ్ 1
అక్టోబర్ 9 - ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలకు ఎన్నికల నోటిఫికేషన్
అక్టోబర్ 9 - అదే రోజు నుంచి నామినేషన్లు ప్రారంభం
అక్టోబర్ 11 - నామినేషన్ల దాఖలు తుది గడువు
అక్టోబర్ 12 - నామినేషన్ల పరిశీలన
అక్టోబర్ 15 - నామినేషన్ల ఉపసంహరణ తుది గడువు
అక్టోబర్ 23 - ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలకు తొలివిడత ఎన్నికలు
నవంబర్ 11 - ఓట్ల లెక్కింపు, ఫలితాలు ప్రకటన

ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల షెడ్యూల్ - ఫేజ్ 2
అక్టోబర్ 13 - ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలకు ఎన్నికల నోటిఫికేషన్
అక్టోబర్ 13 - అదే రోజు నుంచి నామినేషన్లు ప్రారంభం
అక్టోబర్ 15 - నామినేషన్ల దాఖలు తుది గడువు
అక్టోబర్ 16 - నామినేషన్ల పరిశీలన
అక్టోబర్ 19 - నామినేషన్ల ఉపసంహరణ తుది గడువు
అక్టోబర్ 27 - ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలకు రెండో విడత ఎన్నికలు
నవంబర్ 11 - ఓట్ల లెక్కింపు, ఫలితాలు ప్రకటన

గ్రామ సర్పంచ్ ఎన్నికల షెడ్యూల్ - ఫేజ్ 1
అక్టోబర్ 17 - గ్రామ సర్పంచ్ ఎన్నికల నోటిఫికేషన్
అక్టోబర్ 17 - అదే రోజు నుంచి నామినేషన్లు ప్రారంభం
అక్టోబర్ 19 - నామినేషన్ల దాఖలు తుది గడువు
అక్టోబర్ 20 - నామినేషన్ల పరిశీలన
అక్టోబర్ 23 - నామినేషన్ల ఉపసంహరణ తుది గడువు
అక్టోబర్ 23 - సర్పంచ్ స్థానాలకు అభ్యర్థుల జాబితా
అక్టోబర్ 31 - ఎన్నికలు, ఓట్ల లెక్కింపు, ఫలితాలు ప్రకటన

గ్రామ సర్పంచ్ ఎన్నికల షెడ్యూల్ - ఫేజ్ 2
అక్టోబర్ 21 - గ్రామ సర్పంచ్ ఎన్నికల నోటిఫికేషన్
అక్టోబర్ 21 - అదే రోజు నుంచి నామినేషన్లు ప్రారంభం
అక్టోబర్ 23 - నామినేషన్ల దాఖలు తుది గడువు
అక్టోబర్ 24 - నామినేషన్ల పరిశీలన
అక్టోబర్ 27 - నామినేషన్ల ఉపసంహరణ తుది గడువు
అక్టోబర్ 27 - సర్పంచ్ ఎన్నికలు రెండో విడత అభ్యర్థుల జాబితా
నవంబర్ 4 - ఎన్నికలు, ఓట్ల లెక్కింపు, ఫలితాలు ప్రకటన

గ్రామ సర్పంచ్ ఎన్నికల షెడ్యూల్ - ఫేజ్ 3
అక్టోబర్ 25 - గ్రామ సర్పంచ్ ఎన్నికల నోటిఫికేషన్
అక్టోబర్ 25 - అదే రోజు నుంచి నామినేషన్లు ప్రారంభం
అక్టోబర్ 27 - నామినేషన్ల దాఖలు తుది గడువు
అక్టోబర్ 28 - నామినేషన్ల పరిశీలన
అక్టోబర్ 31 - నామినేషన్ల ఉపసంహరణ తుది గడువు
అక్టోబర్ 31 - సర్పంచ్ ఎన్నికలు మూడో విడత అభ్యర్థుల జాబితా
నవంబర్ 8 - ఎన్నికలు, ఓట్ల లెక్కింపు, ఫలితాలు ప్రకటన

# "లోకేష్ అన్నా.. నీకో ప్రత్యేక బహుమతి!

**హైదరాబాద్- సూర్య వాస్తవం, సెప్టెంబర్ 29:** ఆసియా కప్ 2025 ఫైనల్‌లో భారత జట్టు అద్భుత విజయంలో తెలుగు ప్లేయర్ తిలక్ వర్మ కీలక పాత్ర పోషించారు. మ్యాచ్ తర్వాత యువ క్రికెటర్ తిలక్ వర్మ ఆంధ్రప్రదేశ్ ఐటీ మంత్రి నారా లోకేష్‌కు ప్రత్యేక బహుమతి ఇచ్చి ఆశ్చర్యపరిచాడు. తాను ఆసియా కప్ ఫైనల్‌లో ధరించిన సైన్డ్ క్రికెట్ టోపీని లోకేష్‌కు బహుమతిగా ఇస్తున్నట్టు తిలక్ వర్మ వీడియో పంపారు.

**"లోకేష్ అన్నా.. నీకో ప్రత్యేక బహుమతి!"**

దుబాయ్‌లో జరిగిన ఆసియా కప్ ఫైనల్ మ్యాచ్‌లో పాకిస్తాన్‌పై భారత్ సంచలన విజయం సాధించిన తర్వాత, తిలక్ వర్మ "లోకేష్ అన్నా..! నీకో ప్రత్యేక బహుమతి! ఈ టోపీ నీకోసమే.. ఆసియా కప్ ఫైనల్‌లో నేను ధరించిన ఈ క్యాప్‌ను ప్రేమతో నీకు ఇస్తున్నా! ఈ ట్వీట్‌తో పాటు, తిలక్ సైన్ చేసిన టోపీని చూపిస్తూ ఒక వీడియో షేర్ చేశాడు. సోషల్ మీడియాలో ఈ వీడియో వైరల్ అయింది. తిలక్ బహుమతి పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ, నారా లోకేష్ తన చీ ఖాతాలో రిప్లై చేశాడు: "తమ్ముడు తిలక్ వర్మ బహుమతి నాకు ఎంతో ప్రత్యేకం! ఈ టోపీ నీ చేతుల మీదుగానే స్వదేశానికి వచ్చాక తీసుకుంటాను, చాంప్!" అని స్పందించారు. ఈ ట్వీట్‌లో లోకేష్ తిలక్‌ను "తమ్ముడు" అని సంబోధించడం గమనార్హం. తిలక్ వర్మ, హైదరాబాద్‌కు చెందిన యువ క్రికెటర్, గుంటూరు స్వస్థలం. ఆసియా కప్ 2025లో తన అద్భుత బ్యాటింగ్‌తో దేశవ్యాప్తంగా ప్రశంసలు అందుకున్నాడు. ముఖ్యంగా ఫైనల్ మ్యాచ్‌లో అతని కీలక ఇన్నింగ్స్ భారత్ విజయంలో నిర్ణయాత్మక పాత్ర పోషించింది. ఈ విజయాన్ని స్మరించుకునేందుకు తాను ధరించిన టోపీని లోకేష్‌కు బహుమతిగా ఇవ్వాలని తిలక్ నిర్ణయించాడు. నారా లోకేష్, తెలుగుదేశం పార్టీ జనరల్ సెక్రటరీ మరియు ఆంధ్రప్రదేశ్ ఐటీ మంత్రిగా, తెలుగు రాష్ట్రాల క్రీడాకారులను ప్రోత్సహిస్తూ వస్తున్నారు. ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అభివృద్ధికి, యువ క్రీడాకారులకు ఆర్థిక సహాయం అందించడంలో లోకేష్ కీలక పాత్ర పోషిస్తున్నారు. తిలక్ వర్మ ఈ బహుమతిని లోకేష్‌కు ఇవ్వడం ద్వారా తన కృతజ్ఞతను తెలియజేశాడు. తిలక్ వర్మ ట్వీట్‌కు అభిమానుల నుంచి భారీ స్పందన వచ్చింది. ఒక అభిమాని రాశాడు: "తిలక్ బ్రో.. నీ గిఫ్ట్ చూస్తే గుండె ఆగినంత పనైంది! లోకేష్ అన్నకు ఇలాంటి సర్‌ప్రైజ్ ఇవ్వడం అద్భుతం! ". మరొకరు, "తెలుగు కుర్రాడు తిలక్.. నీవు మా గర్వం!" అని కామెంట్ చేశారు. ఈ ఘటన రాజకీయ, క్రీడా రంగాల మధ్య సానుకూల బంధాన్ని సూచిస్తూ, తెలుగు రాష్ట్రాల్లో ఆనందోత్సాహాలను రేకెత్తించింది. లోకేష్ తన ట్వీట్‌లో తిలక్ స్వదేశానికి తిరిగి వచ్చినప్పుడు ఈ టోపీని అతని చేతుల మీదుగా తీసుకోవాలని పేర్కొన్నారు. తిలక్ వర్మ ఆసియా కప్ విజయం మరియు ఈ బహుమతి తెలుగు క్రీడాకారులకు ఒక స్ఫూర్తిగా నిలుస్తుందని భావిస్తున్నారు.

# 42శాతం రిజర్వేషన్లు బీసీ బిడ్డలకు ఇచ్చిన వరం

- **మేము ఎంతో మాకు అంతా వాటా అని రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం కులగణన**
- **మేము ఎవరికి వ్యతిరేకం కాదు... ఎవరి నోటి కాడ ముద్ద లాక్కోవడం లేదు**
- **42 శాతం రిజర్వేషన్లు వ్యతిరేకించి బీసీ బిడ్డల ఆగ్రహానికి గురికావద్దు**
- **మంత్రి వాకిటి శ్రీహరి హెచ్చరిక**

**హైదరాబాద్- సూర్య వాస్తవం, సెప్టెంబర్ 29:** :42శాతం రిజర్వేషన్లు బీసీ బిడ్డలకు ఇచ్చిన వరం అని,మేము ఎంతో మాకు అంతా వాటా అని రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం రేవంత్ రెడ్డి రాష్ట్రంలో కులగణన చేశారని మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు.సోమవారం గాంధి భవన్ లో మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి మాట్లాడారు. కులగణన ఆధారంగా బీసీ రిజర్వేషన్లు ఇవ్వాలి అని నిర్ణయించామన్నారు.మేము ఎవరికి వ్యతి రేకం కాదు...ఎవరి నోటి కాడ ముద్ద లాక్కోవడం లేదన్నరు.రాష్ట్రప్రజలందరికి బతుకమ్మ,దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు.దసరా కంటే ముందే బిసి బిడ్డలకు పండుగ వాతావరణం వచ్చి ంది మాతృమూర్తికి ప్రసవ వేదన అనేది ప్రకృ తి ఇచ్చిన వరంవాస్తవానికి బీసీలకు రిజర్వేష న్లలలో ఇంకా వాటా రావాలి కానీ కుదించుకొని 42శా తం రావాలి అని అడుగుతున్నాంఅన్ని పార్టీల బీసీ నాయకులకు నేను కోరుతున్నాను. పార్టీ మెప్పు కోసం,నాయకుల మెప్పు కోసం ఎవరు మాట్లాడి సమాజంలో తలవంపులు తెచ్చుకోవద్దుఇది న్యాయపరమైన కోరిక....రిజర్వేషన్లు అమలు కాకపోతే బీసీ బిడ్డలు ఇంకా వెనకబడిపోతారు... అని రాహుల్ గాంధీ ఎవరు ఎంతో వారి అంతా వాటా రిజర్వేషన్లు అన్నారుజయలలిత బిసి రిజర్వేషన్ల పెంచి 9 షెడ్యూలు పెట్టినప్పుడు జయలలిత పార్టీ కేంద్రంలో అధికారంలో లేదు.రాష్ట్రాల్లో ప్రజలు కోరుకుంటున్నారు.

## సంపాదకీయం

# తొక్కిసలాటలు ఎందుకు జరుగుతున్నాయి

తమిళనాడులోని కరూర్‌లో నటుడు, టీవీకే అధినేత విజయ్ ప్రచార సభలో జరిగిన తొక్కిసలాటలో 38 మంది ప్రాణాలు కోల్పోవడం.. దేశవ్యా?ప్తంగా సంచలనం సృష్టించింది. ఇదొక్కటే కాదు దేశవ్యాప్తంగా తరచుగా ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయి. ఈ ఏడాదిలో కుంభమేళా మొదలు ఢిల్లీ రైల్వేస్టేషన్, గోవా, ఆర్సీబీ విజయోత్సవ వేడుకల్లో తొక్కిసలాట జరిగి అనేక మంది ప్రాణాలు కోల్పోయారు. సముద్రం ఉప్పొంగలేదు, అగ్ని కీలలు ఎగసి పడలేదు, గాలివాన బీభత్సం సృష్టించలేదు, ఏ వాహనానికి ప్రమాదం జరగనూ లేదు. కానీ ఏం జరుగుతుందో తెలుసుకునేలోపే 38 మంది ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి. తమిళనాడులోని కరూర్‌లో నటుడు, టీవికే పార్టీ అధినేత విజయ్ ప్రచార సభలో జరిగిన తొక్కిసలాట అంతులేని విషాదం మిగిల్చింది. ఈ ఘటనలో మరో 50 మందికి పైగా గాయాలపాలయ్యారు. మృతుల్లో పిల్లలు కూడా ఉండటం గుండెలను పిండేస్తోంది. అయితే ఇది ఎక్కడో ఒక చోట, ఎప్పుడో ఒకసారి జరిగిన ఘటన కాదు. ఈ ఏడాది జనవరి మొదలు ఇప్పటి దాకా.. దేశవ్యాప్తంగా జరిగిన తొక్కిసలాటల్లో అనేక మంది మృత్యువాతపడ్డారు. వేడుకగా నిర్వహించే కార్యక్రమాలే.. మృత్యుకూపాలుగా మారుతుండటంపై సర్వత్రా ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.2025 జనవరిలో మహాకుంభ మేళాలో తొక్కిసలాట జరిగింది. జనవరి 29న మౌని అమావాస్య సందర్భంగా పవిత్ర స్నానాలు ఆచరించడానికి భక్తులు వచ్చిన క్రమంలో తొక్కిసలాట జరిగి 30 మంది మృతిచెందారు. 60 మందికిపైగా క్షతగాత్రులయ్యారు. ఆ తర్వాత ఫిబ్రవరిలో ఢిల్లీలోని రైల్వేస్టేషన్‌లో జరిగిన తొక్కిసలాటలో మహిళలు, పిల్లలు సహా 18 మంది చనిపోగా మరో 20 మందికిపైగా గాయపడ్డారు. మేలో గోవాలోని శ్రీ లైరై దేవి ఆలయంలో జరిగిన తొక్కిసలాటలో ఆరుగురు, జూన్‌లో ఆర్సీబీ ఐపీఎల్ టైటిల్ గెలిచిన సందర్భంగా బెంగళూరు చిన్నస్వామి స్టేడియం వద్ద చేపట్టిన విజయోత్సవ ర్యాలీలో తొక్కిసలాట జరిగి 11 మంది ప్రాణాలు కోల్పోయారు. 33 మంది గాయపడ్డారు. ఇదే నెల.. పూరి రథయాత్రలో ముగ్గురు చనిపోయారు. సెప్టెంబర్ 27న కరూర్‌లో 8 మంది పిల్లలతో సహా 38 మంది తొక్కిసలాటకు బలయ్యారు.అప్పటివరకు ఆహ్లాదంగా ఉన్న ప్రదేశాలు.. తొక్కిసలాటతో మృత్యుకూపాలుగా మారుతున్నాయి. దీనికి సాధారణంగా.. క్రౌడ్‌లో ఉండే ప్యానిక్ కారణం అని నిపుణులు చెబుతున్నారు. అయితే ఫోరెన్సిక్ సమీక్షలు, పరిశోధనల వివరాల ప్రకారం తొక్కిసలాటలకు ముఖ్య కారణం.. ప్రమాదకర రీతిలో జన సాంద్రత ఉండటమే అని తెలుస్తోంది. ఒక చదరపు మీటర్ ప్రదేశంలో సాధారణంగా 5-7 మంది ఉండాల్సింది.. అంతకంటే ఎక్కువగా కుక్కినట్లుగా ఉండటం, కాలు కదిపే అవకాశం కూడా లేకపోవడం వల్ల.. తో పరిస్థితి దగజారుతోంది. మనం నీళ్లను చిన్నగా తాకితే ఎలా అలలు ఏర్పడతాయో.. మొత్తం ప్యాక్డ్‌గా ఉన్న జనాన్ని ఎవరైనా చిన్నగా తోసినా.. అది పలు రెట్లు పెరిగి కిందపడిపోతారు. అనంతరం ఇతరులు ప్యానిక్ అవుతూ.. అటు ఇటు పరుగెడుతూ తప్పించుకోవడానికి ప్రయత్నిస్తారు. ఈ క్రమంలో కింద పడిపోయిన వారు.. మిగతా వాళ్ల కాళ్ల కింద చిక్కుకుపోయి, ఊపిరాడక ప్రాణాలు కోల్పోతారు.రాజకీయ పార్టీల సభలు, సినిమా వేడుకలు, రవాణా ప్రాంతాల్లో ఇలాంటి తొక్కిసలాటలు ఎక్కువగా జరుగుతున్నాయి. ఇలాంటి కార్యక్రమాల్లో కొన్ని సందర్భాల్లో పుకార్లు ప్యానిక్‌ను సృష్టిస్తున్నాయి. అది తొక్కిసలాటలకు దారి తీస్తోంది.క్రౌడ్ కంట్రోల్ విషయంలో నిర్వహకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. సరైన ఎంట్రీ, ఎగ్జిట్ ప్లానింగ్.. కార్యక్రమం జరిగే ప్రదేశంలో లైనింగ్స్, బ్యారికేడ్లు లేకపోవడం తొక్కిసలాటలకు దారితీస్తోంది. ఇక జనం ఎక్కువగా వచ్చే ఈవెంట్లలో క్రౌడ్ మేనేజర్లను మోహరించడం లేదు. కొన్ని సందర్భాల్లో పరిస్థితిని బట్టి నిర్ణయం తీసుకునేందుకు వారికి ట్రైనింగ్, అనుమతి ఇవ్వడం లేదు. ఒకవేళ వలంటీర్లను నియమించినా.. వారికి ప్రమాదకర జనసాంద్రత గురించి అవగాహన లేక క్రౌడ్‌ను కంట్రోల్ చేయలేకపోతున్నారు. ఫలితంగా తొక్కిసలాటలకు దారితీస్తోంది.వివిధ కార్యక్రమాల్లో లీడర్లు, పూజలు, దర్శనం అంటూ.. జనాలను ఎక్కువ సమయం వెయిట్ చేయిస్తున్నారు. తాజాగా కరూర్‌లో విజయ్ కోసం కూడా అభిమానులు దాదాపు 6 గంటలు ఎదురుచూడాల్సి వచ్చింది. ఇలా జరిగినప్పుడు ప్రజల్లో అసహనం పెరుగుతుంది. కుంభమేళా లాంటి ప్రదేశాల్లో సీసీటీవీలు, క్రౌడ్‌ను సూచించే సెన్సార్లు ఏర్పాటు చేసినా.. అవి ఇచ్చిన డేటా ఆధారంగా నిర్ణయం తీసుకోవడంలో నిర్వాహకులు విఫలం అయ్యారు. ఏదైనా అనుకోని సంఘటన జరిగితే.. అంబులెన్స్‌లు రావడానికి, జనాలు పారిపోవడానికి సరైన మార్గాలు ఉండటం లేదు.ఇంత మంది ప్రాణాలు తీస్తున్న ఇలాంటి తొక్కిసలాటలను సీరియస్‌గా పరిగణించాలి. అవసరమైతే నిర్వాహకులు పటిష్ట భద్రత చర్యలు తీసుకునేలా చట్టాలు రూపొందించాలి. ఆర్సీబీ ఘటన తర్వాత కర్ణాటక ప్రభుత్వం క్రౌడ్ కంట్రోల్ బిల్ 2025 తీసుకొచ్చింది. రాజకీయ, సినిమా, మతపరమైన కార్యక్రమాలకు అనుమతులు ఇచ్చేటప్పుడు.. నిర్వాహకులకు.. వారు తీసుకోవాల్సిన భద్రత చర్యల గురించి వివరించాలి. అంతర్జాతీయంగా అమలులో ఉన్న భద్రత ప్రమాణాలు పాటించేలా చేయాలి. లేదంటే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించాలి. కార్యక్రమం ఏర్పాటు చేసే ప్రదేశానికి అనుగుణంగా జన సమూహానికి (అంచనాలు కాదు, శాస్త్రీయంగా లెక్కించాలి) అనుమతించాలి. అలాగే ఇండిపెండెంట్ నిపుణులు ధ్రువీకరించిన క్రౌడ్ మేనేజ్‌మెంట్ ప్లాన్లను నిర్వాహకులు అధికారులకు ముందే సమర్పించేలా చర్యలు చేపట్టాలి.ఇలాంటి కార్యక్రమాల్లో మన భద్రత కేవలం నిర్వాహకులపై మాత్రమే లేదు. మన గురించి కూడా మనం జాగ్రత్తలు తీసుకోవాలి.ఇలాంటి కార్యక్రమాలకు వెళ్లాలనుకుంటున్నవారు.. వీలైతే ముందుగా లేదా ఆలస్యంగా వెళ్లాలి.జనం ఎక్కువగా ఉన్నప్పుడు ప్రశాంతంగా ఉండాలి, ఎవరినీ ముందుకు తోయకూడదు.ఈవెంట్లలో బయటకు వెళ్లే దారులు ఎటు వైపు ఉన్నాయో తెలుసుకోవాలి.అనూహ్యంగా తొక్కిసలాటలో చిక్కుకున్నప్పుడు.. చేతులు చెస్ట్‌పై పెట్టుకోవాలి. ఇలా చేస్తే ఊపిరి తీసుకోవచ్చు.ఒకవేళ కింద పడిపోతే.. తల, మెడ కవర్ అయ్యేటట్లు చేతులు అడ్డుపెట్టుకుని ముడుచుకుపోవాలి. వీలైనంత త్వరగా పైకి లేచేందుకు ప్రయత్నించాలి.మతపరమైన కార్యక్రమం అయినా, రాజకీయ ప్రచార సభ అయినా, సినిమా ఈవెంటైనా.. అధిక సంఖ్యలో జనం పాల్గొంటారు. ఇలాంటి భారీ సమావేశాలకు భారత్ ప్రసిద్ధి. అయితే ఇలాంటి కార్యక్రమాల్లో నిర్వహణ లేమితో తొక్కిసలాటలు జరిగి అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారు. అలా జరగకుండా ఉండాలంటే.. నిర్వాహకులు జాగ్రత్తగా ప్లాన్ చేసుకోవాలి. సరైన సౌకర్యాలను ఏర్పాటు చేసి జనం భద్రతకు మొదటి ప్రాధాన్యం ఇవ్వాలి. క్రౌడ్ మేనేజర్లకు సరైన శిక్షణ ఇవ్వాలి. ఇక కరూర్ ఘటనను దేశవ్యాప్తంగా ప్రభుత్వాలు ఒక మేల్కొలుపుగా పరిగణించి పటిష్ట చర్యలు చేపట్టాలి. ప్రభుత్వాలు మెరుగైన చట్టాలను రూపొందించాలి. ఎక్కువమంది ప్రజలు హాజరయ్యే సభలు, కార్యక్రమాలకు.. సరైన ప్లానింగ్ ఉంటేనే అనుమతులు ఇవ్వాలి. ఇలాంటి జాగ్రత్తలు తీసుకుంటే భవిష్యత్తులో కరూర్ లాంటి దుర్ఘటనలను నివారించడానికి వీలవుతుంది.

# లంచాలు తీసుకొని అభివృద్ధి చేస్తున్నా


**• వైరల్ గా మారిన కామెంట్స్**

ఏలూరు, సూర్య వాస్తవం, సెప్టెంబర్ 29: ఏపీలో రాజకీయాలు ఆసక్తికరంగా మారుతున్నాయి. ముఖ్యంగా కూటమి ప్రభుత్వంలో ఎమ్మెల్యేల తీరు ఇప్పుడు చర్చకు దారితీస్తోంది. గత కొద్దిరోజులుగా జరుగుతున్న పరిణామాలు కూటమిలో క్రమశిక్షణను ప్రశ్నిస్తున్నాయి. శాసనసభలో బిజెపి ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు టిడిపి ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ. జగన్ హయాంలో సినీ ప్రముఖులు కలిసినప్పుడు జరిగిన పరిణామాలపై స్పందించారు. ఎగతాళిగా మాట్లాడారు. చిరంజీవి ప్రస్తావన తీసుకురావడంతో మెగా అభిమానులు ఆగ్రహంగా ఉన్నారు. అయితే ఈ వివాదం పై సీఎం చంద్రబాబు కూడా స్పందించినట్లు తెలుస్తోంది. ఎమ్మెల్యేల తీరుపై అసహనం వ్యక్తం చేసినట్లు సమాచారం. సరిగ్గా ఇటువంటి సమయంలో జనసేన ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ ప్రభుత్వ అవినీతితో పాటు ఎమ్మెల్యేల లంచాల పై సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం ఈ వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ప్రముఖ జర్నలిస్టు జాఫర్ తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్‌తో ఇంటర్వ్యూ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ అవినీతితో పాటు ఎమ్మెల్యేల ఆదాయంపై ప్రశ్నించారు. అయితే దీనిపై మనసులో ఉన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు బొలిశెట్టి. తనతో పాటు నూటికి 99 మంది ఎమ్మెల్యేలు ఇలానే చేస్తు



న్నారు అంటూ ఆయన చెప్పుకు రావడం విశేషం. వాత పెట్టేది మేమే.. వెన్న పూసేది మేమే.. అలాగే ప్రతి అంశంలోనూ డబ్బుల లావాదేవీలు నడుస్తాయని చెప్పుకొచ్చారు. నాలుగు నుంచి ఐదు కోట్ల రూపాయల వరకు లంచాలు వస్తాయని బహిరంగంగానే ఆయన వ్యాఖ్యానించారు. ముఖ్యంగా రియల్ ఎస్టేట్ వ్యాపారంలో ఎమ్మెల్యేలకు ఎక్కువగా ఆదాయం సమకూరుతోందని? తనకు కూడా అదే మాదిరిగా వచ్చిందని బొలిశెట్టి నిర్మొహమాటంగా చెప్పడం విశేషం.అయితే ఇటీవల జరుగుతున్న పరిణామాలు కూటమిని ఇరకాటంలో పెడుతున్నాయి. ప్రస్తుతం మూడు పార్టీల ఉమ్మడి ప్రభుత్వం నడుస్తోంది. ఎమ్మెల్యేలు క్రమశిక్షణతో మెలగాలని మూడు పార్టీల నాయకత్వాలు సూచించాయి. కానీ ఎమ్మెల్యేలు స్వేచ్ఛకు మించి మాట్లాడుతున్నారు. తమపార్టీలతోపాటు కూటమికి ఇబ్బందులు తెచ్చి పెడుతున్నారు. ఇప్పుడు ఎమ్మెల్యే బొలిశెట్టి అలా స్పందించేసరికి.. సోషల్ మీడియాలో ఈ అంశం వైరల్‌గా మారింది. తరచూ వివాదాల్లో చిక్కుకుంటున్నారు బొలిశెట్టి శ్రీనివాస్. అప్పట్లో అల్లు అర్జున్ సినిమా విషయంలో సైతం అతిగా స్పందించారన్న విమర్శ ఉంది. అప్పట్లో హైకమాండ్ గట్టిగానే హెచ్చరించినట్లు ప్రచారం జరిగింది. ఇప్పుడు లంచాలు సహజం అన్నట్టు.. ఏకంగా ఓ మీడియా ఇంటర్వ్యూలోనే బొలిశెట్టి వ్యాఖ్యానించడం వివాదాస్పదంగా మారుతోంది. మరి దీనిపై జనసేన నాయకత్వం, కూటమి ప్రభుత్వం ఎలా స్పందిస్తుందో చూడాలి.


# టమాటా రైతుల కన్నీరు



కర్నూలు, సూర్య వాస్తవం, సెప్టెంబర్ 29: దసరా సమీపిస్తోంది. కూరగాయలతో పాటు నిత్యవసరాల అమ్మకాలు పెరిగాయి. వాటి ధరలు చూస్తుంటే మాత్రం మండిపోతున్నాయి. ముఖ్యంగా టమాటా ధర పాతిక రూపాయల కు పైగానే ఉంది. కానీ ఏపీలో ఆ ప్రాంతాల్లో మాత్రం కిలో 50 పైసలకే దొరుకుతుంది. రూపాయి ఇస్తామంటే రైతులు ఎగబడి ముందుకు వచ్చి అమ్ముతున్నారు. అయితే ధరల స్థిరీకరణ లేకపోవడం, యంత్రాంగం ముందు చూపు లేకపోవడం వంటి కారణాలతో పంట లభ్యమయ్యే చోట తక్కువ ధర పలుకుతోంది. ఇతర ప్రాంతాల్లో మాత్రం అందనంత దూరంలో ఉంది. దీంతో టమాటా రైతు పడుతున్న బాధ అంతా ఇంతా కాదు.ఏపీలో టమాటా పంటకు పెట్టింది పేరు కర్నూలు జిల్లా. జిల్లా వ్యాప్తంగా విరివిగా పండుతుంది టమాట. ప్రస్తుతం పంట అందుబాటులోకి వచ్చింది. దిగుబడి బాగా ఉంది. కానీ ధర మాత్రం పూర్తిగా పడిపోయింది. కొనుగోలు చేసేందుకు వ్యాపారులు ఆసక్తి చూపలేదు. అయితే ధర విషయంలో చేదు అనుభవం ఎదురు కావడంతో రైతులు తీవ్ర ఆగ్రహానికి గురవుతున్నారు. మార్కెట్లో పోసి నిరసన వ్యక్తం చేస్తున్నారు. టమాటా విక్రయాలు జరపకుండానే ఆరుగాళం కష్టపడే రైతుకు శ్రమకు తగ్గ ఫలితం రావడం లేదు. పెట్టుబడులు కూడా తిరిగి రావడం లేదు. ఈ క్రమంలో పంటలు పండించి అప్పుల పాలవుతున్నారు. రాష్ట్రంలో ఇతర ప్రాంతాల్లో కిలో టమాట పాతిక రూపాయల పై మాటే. కానీ కర్నూలు జిల్లాలో(రైతులు వద్ద టమాటా రూపాయికి కూడా అడగడం లేదు. ఇలా ధరల స్థిరీకరణ లేకపోవడంతో నష్టపోవడం రైతుల వంతు అవుతోంది. కనీసం గ్రామం నుంచి మార్కెట్ కు తీసుకొచ్చేందుకు రవాణా ఖర్చులు కూడా రావడం లేదు. అటువంటప్పుడు పంట సేకరణ ఎందుకు చేయాలని కొందరు.. తెచ్చిన పంటను రహదారుల పక్కనే పారేస్తున్నారు మరి కొందరు. మార్కెట్కు తీసుకువచ్చినవారు వ్యాపారులు తక్కువ ధరకు అడుగుతుండడంతో.. తీవ్ర ఆవేదనకు లోనవుతున్నారు. మార్కెట్లో టమాటా పారబోసి నిరసన తెలుపుతున్నారు.

# 15 నెలల కాలంలోనే రూ.10,600 కోట్లు

తిరుమల, సూర్య వాస్తవం, సెప్టెంబర్ 29: ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం పర్యాటక రంగానికి పెద్దపీట వేస్తోంది. తాము అధికారంలోకి వచ్చిన 15 నెలల్లోనే రూ.10,600 కోట్ల పెట్టుబడులు ఆకర్షించామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పుకొచ్చారు. భవిష్యత్తులో 50 వేల గదులు, 10 వేల హోంస్టేలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. తిరుపతి, అన్నవరం వంటి ప్రాంతాలను వివాహ వేదికలుగా మార్చడంతోపాటు, బౌద్ధ స్థలాలను అభివృద్ధి చేయడమే కాక 100 ఆలయాల్లో టెంట్ సిటీలు అభివృద్ధి చేయబోతున్నట్లు ప్రకటించారు.ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అతి తక్కువ సమయంలోనే పర్యాటక రంగంలో భారీగా పెట్టుబడులు వచ్చాయని.. రాష్ట్రాన్ని పర్యాటక రంగానికి గమ్యస్థానంగా మారుస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారు. విజయవాడలో నిర్వహించిన పర్యాటక దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న సీఎం చంద్రబాబు కీలక వ్యాఖ్యలు చేశారు. తాము అధికారంలోకి వచ్చిన 15 నెలల్లోనే సుమారు 103 పర్యాటక ప్రాజెక్టులకు ఒప్పందాలు చేసుకున్నామని.. రూ.10,600 కోట్ల పెట్టుబడులను తీసుకొచ్చామని తెలిపారు. అలానే రానున్న రోజుల్లో 50 వేల గదులు,



10 వేల హోం స్టేలను అందుబాటులోకి తీసుకురాబోతున్నట్లు తెలిపారు.ఈ సదర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. రానున్న భవిష్యత్తు అంతా పర్యాటక రంగం మీదనే ఆధారపడి ఉండబోతుంది. దీన్ని దృష్టిలో పెట్టుకుని 2024-29 పర్యాటక విధానం తీసుకొచ్చాం.. రాయితీలు అందిస్తామని తెలిపారు. రానున్న నాలుగు సంవత్సరాల్లో పర్యాటక రంగంలో ఎకో సిస్టమ్‌ని తీసుకొస్తామని తెలిపారు. ఈ రంగంలోని అన్ని సర్వీసులను కృత్రిమ మేధకు అనుసంధానిస్తామని తెలిపారు. అలానే స్మార్ట్ టూరిజం యాప్‌ను కూడా తీసుకొచ్చామని చెప్పుకొచ్చారు.రాష్ట్రంలో పర్యాటక రంగం అభివృద్ధికి అనేక అవకాశాలు ఉన్నాయి.. ఈ రంగంలో పెట్టుబడులు పెట్టేవారికి అన్ని రకాలుగా ప్రోత్సాహకాలు అందిస్తామని తెలిపారు. దీనిలో భాగంగా అరకువ్యాలీ, విశాఖ, తిరుపతి, రాయలసీమ, కోనసీమలో ఉన్న హోంస్టేలను వినియోగించుకుని.. ఆ ప్రాంతాలను మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు. పర్యాటక రంగం వల్ల వ్యక్తిగత ఆదాయంతో పాటు తలసరి ఆదాయం కూడా పెరుగుతాయని చెప్పుకొచ్చారు. అమెరికాలో కేవలం పర్యాటక రంగం వల్ల 2.36 ట్రిలియన్ డాలర్ల ఆదాయం వస్తుండగా.. మన దేశంలో మాత్రం 231 బిలియన్ డాలర్లు మాత్రమే వస్తుంది అన్నారు. ప్రతి రోజు లక్షల మంది తిరుమలకు వస్తున్నారు. అయితే వారు కేవలం దర్శనం చేసుకుని.. ఒక్కరోజు ఉండి వెళ్లి పోతున్నారు. అలాకాకుండా వారు తిరుపతిలోనే కనీసం మూడురోజులు ఉండేలా కార్యక్రమాలు రూపొందిచబోతున్నాము. అనలానే తిరుపతి, అన్నవరం ప్రాంతాలను వివాహ వేదికలుగా మార్చబోతున్నాం అని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పుకొచ్చారు. పర్యాటక రంగం అభివృద్ధిలో భాగంగా రాష్ట్రంలో 40 బౌద్ధ స్థలాలు అభివృద్ధి చేయడమేకాక.. 100 ఆలయాల్లో టెంట్‌సిటీలను ఏర్పాటు చేస్తామని చెప్పుకొచ్చారు. అలానే కేంద్రప్రభుత్వం 422కోట్లతో 8 పర్యాటక ప్రాజెక్టులు మంజూరు చేసిందన్నారు. వీటిని పీపీపీ విధానంలో అభివృద్ధిచేస్తామన్నారు. 2027గోదావరి పుష్కరాలనాటికి రాజమహేంద్రవరాన్ని అద్భుతమైన పర్యాటక ప్రాంతంగా తయారుచేస్తామని చెప్పుకొచ్చారు.

# త్వరలో టీడీపీ కమిటీలు



గుంటూరు, సూర్య వాస్తవం, సెప్టెంబర్ 29: టీడీపీ రాష్ట్ర కమిటీ ఎలా ఉండబోతోంది.. ఎవరెవరికి ఈ సారి అవకాశాలు ఉంటాయి.. టీడీపీ జాతీయ అధ్యక్షుడు సీఎం చంద్రబాబు త్వరలో టీడీపీ స్టేట్ కమిటీ ఏర్పాటు జరుగుతుందని స్పష్టత ఇవ్వడంతో పార్టీ వర్గాల్లో చర్చ మొదలయింది.. ఆ దిశగా ఇప్పటికే పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో సమావేశాలు ముగిసాయి. అసలు తెలుగుదేశం పార్టీలో సంస్థాగత మార్పులు ఎలా ఉండబోతున్నాయి? టీడీపీలో సంస్థాగత మార్పులపై చర్చ. తెలుగుదేశం పార్టీలో సంస్థాగత మార్పులు.. క్రియాశీల పదవులు, మిగిలిన నామినేటెడ్ పదవుల భర్తీకి సంబంధించి చర్చజరుగుతోంది. ఈ నెలాఖరు లోగా మరికొన్ని నామినేటెడ్ పదవులు భర్తీ అయ్యే అవకాశం ఉంది. దీంతోపాటు త్వరలో జిల్లా కమిటీలను పూర్తిచేసి ఆ తర్వాత రాష్ట్ర టీడీపీ కార్య వర్గం ఏర్పాటుపై దృష్టి పెట్టనుంది టీడీపీ అధిష్టానం.. ఆ క్రమంలో రాష్ట్ర టీడీపీ కమిటీకి సంబంధించి పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. జిల్లా కమిటీలు పూర్తి చేసి వెంటనే స్టేట్ కమిటీలపై దృష్టి పెట్టనున్నారు. యువత, మహిళలకు ఎక్కువగా అవకాశాలు వచ్చే పరిస్థితి కనిపిస్తోంది.. యువతను బాగా ఎంకరేజ్ చెయ్యాలనే అలోచనలో పార్టీ అధిష్టానం ఉందంట. అందులో భాగంగానే కొన్ని కీలక నిర్ణయాల దిశగా అడుగులు వేస్తోందంట.. ఎన్నికల సమయంలో పార్టీకి సేవలు అందించిన వారికి , టికెట్లు రానివారు.. అదే విధంగా మహిళలకు ఈసారి కమిటీల్లో ప్రాధాన్యత దక్కనుంది. కార్యకర్తలుగా కెరీర్ ప్రారంభించి పార్టీని అంటి పెట్టుకుని ఉన్న నేతలకు అవకాశాలు రానున్నాయి. సీఎం చంద్రబాబు కూడా ఇదే అంశాన్ని నేతలకు చెబుతున్నారు. పార్టీతో పాటు నామినేటెడ్ పదవులు ఆశిస్తున్న వారి గురించి ఆరా. పార్టీ పదవులు తీసుకోడానికి ఎవరెవరు సుముఖత వ్యక్తం చేస్తున్నారు? ఎవరు నామినేటెడ్ పదవులు అడుగుతున్నారనే అంశంపై కూడా హైకమాండ్ స్పష్టత తీసుకుంటోంది. జిల్లాల వారీగా కమిటీలు ఏర్పాటు జరిగిన తర్వాత రాష్ట్ర కమిటీపై దృష్టి పెట్టనున్నారు. కొంతమంది నామినేటెడ్ పదవులు కోరుకుంటున్నారు, పార్టీ పదవులు నిర్వహించేందుకు అంత సుముఖంగా లేరు. వీరిని కూడా దృష్టిలో పెట్టుకుని కొన్ని నిర్ణయాలు తీసుకోనున్నారు. ఆ దిశగా జిల్లాల వారీగా యువ నేతలు, మహిళా నేతల లిస్ట్ రెడీ అవుతోందంట. పార్టీని, ప్రభుత్వాన్ని సమన్వయం చేసుకోవాలని సూచనలు. ఇదే విధంగా పార్టీని ప్రభుత్వాన్ని సమన్వయం చేసుకుని ముందుకు వెళ్లాలని సీఎం పదే పదే చెబుతున్నారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు పార్టీ పరంగా ముందుకు తీసుకు వెళ్లాలనే విధంగా నేతలకు సూచనలు ఇస్తున్నారు.. పార్టీకి సంబంధించిన కార్యక్రమాల్లో పాల్గొనాలని నేతలకు చెబుతున్నారు. జిల్లా కమిటీ అయినా రాష్ట్ర కమిటీ అయినా ఇదే రకమైన సూచనలతో ఏర్పాటు జరగనుంది.. త్వరలోనే అన్ని కమిటీలు పూర్తి చెయ్యాలనే ఆలోచనలో టీడీపీ అధిష్టానం ఉందంట.

## గుత్తిలో ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలి

• సీఐకి వినతి పత్రం ఇచ్చిన సిపిఐ నాయకులు



గుత్తి, సూర్య వాస్తవం, సెప్టెంబర్ 29 : గుత్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ రామారావుని మర్యాద పూర్వకంగా కలవడమైనది మరి గుత్తికి సం బంధించినటువంటి ట్రాఫిక్ సమస్యలు గుంతకల్ రోడ్డు ఎన్‌హెచ్ 67 రోడ్డుకు సంబంధించినటువంటి మరమత్తుల మరియు గుత్తిలో ఉన్నటువంటి ట్రాఫిక్ సమస్య పై న ఎన్టీఆర్ సర్కిల్ నుండి రాజీవ్ గాంధీ సర్కిల్ వరకు ట్రాఫిక్ చా లా అద్మానంగా ఉంది వాటిపైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేయడమైనది.విటి అన్నిటి పైన కూడ సానుకూలంగా స్పందించి ట్రాఫిక్ సమస్యలు లేకుండా చే యడానికి నా వంతు కృషి చేస్తా నని సిఐ రామారావు చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి జి.రామదా సు,పట్టణ కార్యదర్శి రాజుయదవ్, పట్టణ సహాయ కార్యదర్శి నజీర్, మండల సహాయ కార్యదర్శి వెంకటరాముడు,ఏఐటీయూసీ అమలి వర్కర్స్ యూనియన్ నాయకులు మల్లికార్జున, దేవేం ద్రప్ప, రమణ, సిపిఐ నాయకులు మల్లికార్జున, శివ, తదిరులు పాల్గొన్నారు.

## ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్‌లో అన్నదానం



అనంతపురం క్రైం, సూర్య వాస్తవం, సెప్టెంబర్ 28: అనంతపురం పట్టణంలోని స్థానిక ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల లో దేవి శరన్నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా అమ్మవారి విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సోమవారం నాడు మూల నక్షత్రం సందర్భంగా అమ్మ వారు సరస్వతి అలంకారంలో దర్శనమిచ్చారు. అమ్మవారికి కళాశాల ప్రిన్సిపల్ డా.పి పద్మశ్రీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు.అనంతరం దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ముఖ్య అతిథిగా పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఏవో డివి రమణ, రాయదుర్గం డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ కే లక్ష్మీనారాయణ, బోధన, బోధనేతర సిబ్బంది, ఆర్ట్స్అండ్‌సైన్స్ కాలేజ్‌గ్రౌండ్‌బార్ వాకర్స్ ఉపాధ్యా యులు ప్రసాద్, రామకృష్ణ(ఆర్‌కే), తలారిశిన, జయకుమార్ పాల్గొన్నారు.



## దసరా మామూలు అడిగితే కఠిన చర్యలు

• ఒకటవ పట్టణ సీఐ వెంకటేశ్వర్లు



అనంతపురం క్రైం, సూర్య వాస్తవం, సెప్టెంబర్ 29: ఎవరైనా దసరా పేరుతో మామూలు లేదా కానుకలు అడిగితే, బలవంతపు వసూలు పాల్పడితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అనంతపురం ఒకటవ పట్టణ సీఐ వెంకటేశ్వర్లు తెలిపారు . మామూళ్ల పేరుతో ఎవరైనా బెదిరించిన తనకు ఫోన్ చేయాలని ఎవరికి భయపడాల్సిన అవసరం లేదని సిఐ వెంకటేశ్వర్లు భరోసా ఇచ్చారు . షాపుల వద్ద గొడవలు చేస్తూ గుంపులు గుంపులుగా వచ్చారా పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## దళితుల భూముల అన్యాక్రాంతంపై హైకోర్ట్ జడ్జితో విచారణ చేయాలి



పుట్టపర్తి, సూర్య వాస్తవం, సెప్టెంబర్ 29: జిల్లా వ్యాప్తంగా దళిత భూముల అన్యాక్రాంతం పై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలని బహుజన చైతన్య వేదిక శివరామకృష్ణ ఆర్డీవో సువర్ణ కు సోమవారం వినతి పత్రం అందజేశారు, శ్రీ సత్య సాయి జిల్లా పుట్టపర్తి మండలంలోని కప్పల బండ రెవిన్యూ పొలంలో దళిత భూముల కబ్జాపై ఆయన ఆర్డీవోకు వివరించారు,ఎట్టి చిన్న రామన్న కు చెందిన మూడెకరాల వ్యవసాయ భూమిని అన్యాక్రాంతం చేసుకున్న విషయం, కొత్తచెరువు మండలం బైరాపురంలో దళితులకు చెందిన నాలుగు ఎకరాల వ్యవసాయ భూమిని మోసం చేసి కాజేసిన విషయాలను ఆ మే దృష్టికి తీసుకెళ్లి న్యాయపరంగ, రికార్డు పరంగా దళితులకు చెందిన భూములు మోసం చేసి ఆక్రమించుకోవడం దళితులను అన్యాయం చేయడానని ప్రశ్నిస్తూ తప్పకుండ వీరికి న్యాయం చేయాలిని కోరారు, వెంటనే ఆర్డీవో స్పందిస్తూ రికార్డు మేరకు తప్పకుండ న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు, రాష్ట్రవ్యాప్తంగా 90 శాతం దళిత భూములు అన్యాక్రాంతమైన విషయం పై హైకోర్టు జడ్జి నేతృత్వంలో విచారణ కమిటీ ఏర్పాటు చేసి ఈ రాష్ట్రంలో దళితుల భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపిపాలని ,బహుజన చైతన్య వేదిక ఆధ్వర్యంలో వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో చైతన్య వేదిక గౌరవాధ్యక్షుడు రొద్దం బాబు ప్రసాద్, రాజశేఖర్ భూ భాధితులు తదితరులు పాల్గొన్నారు.







## పేదల ఆరోగ్యానికి అత్యధిక ప్రాధాన్యమిస్తోన్న

# కూటమి ప్రభుత్వం



**15 నెలల్లోనే ఎన్టీఆర్ వైద్య సేవ కింద గుండె జబ్బులకు రూ.వెయ్యి 4కోట్లను ఖర్చు చేశాం**

**గుండెచప్పుడు ఆగకుండా వైద్యసేవలు అందిస్తున్న డాక్టర్ల సమాజానికి శుభాకాంక్షలు**

**రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, వైద్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్**

అనంతపురం క్రైం, సూర్య వాస్తవం, సెప్టెంబర్ 29 : తమ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పేదల ఆరోగ్యానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, వైద్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. సోమ వారం అనంతపురం నగరంలోని శారదా నగర్‌లో ఉన్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో నిర్వహించిన వరల్డ్ హార్ట్ డే - 2025 మరియు కార్డియాలజీ విభాగం ఆధ్వర్యంలో 100 ఇమేజ్ గైడెడ్ పీసీఐలు, 500 యాంజి యోప్లాస్టీ శస్త్రచికిత్సలు విజయవంతంగా పూర్తి అయిన సందర్భంగా నిర్వహించిన సంబరాల్లో రాష్ట్ర ఆరోగ్యం, కుటుంబ సంక్షేమ, వైద్యశాఖ మంత్రివర్యులు సత్య కుమార్ యాదవ్, జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, డిఎంహెచ్‌ఓ డా.ఈబి.దేవి, ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డా.విజయశ్రీ, జిజిహెచ్ సూపరింటెండెంట్ డా.కేఎల్.సుబ్రహ్మణ్యం, జిజిహెచ్ అడ్మినిస్ట్రేటర్ మల్లికార్జున రెడ్డి, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి డిప్యూటీ సూపరింటెండెంట్ డా.బెనెడిక్ట కోఇల్హో, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ.. వరల్డ్ హార్ట్ డే సందర్భంగా గుండెచప్పుడు ఆగకుండా విశేషమైన వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్ల సమాజానికి శుభాకాంక్షలు మరియు ధన్యవాదాలు తెలియజేశారు. 25 ఏళ్లుగా వరల్డ్ హార్ట్ డే జరుగుతోందని, ఈ సంవత్సరం నినాదం "డోంట్ మిస్ ఏ బీట్" అంటే హృదయ వ్యాధులపై అవగాహన పెంచడం ద్వారా మన ప్రాణాలను మరియు మన ప్రియమైన వారి ప్రాణాలను కోల్పోకూడదని సూచిస్తోందని, దీనిపై విస్తృతమైన అవగాహన కార్యక్రమాలు మరియు నివారణ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతోందన్నారు. ప్రపంచవ్యాప్తంగా గుండె జబ్బులు కారణంగా మరణిస్తున్న వారి సంఖ్య 20 శాతంగా ఉందని, అయితే 80 శాతం నివారించదగ్గ జబ్బు ఇదని, ఆహారపు అలవాట్లు, జీవనశైలిలో మార్పులు చేసుకుంటే గుండె జబ్బు బారిన పడకుండా కాపాడుకునే అవకాశం ఉందన్నారు. మన రాష్ట్రంలో కూడా వస్తున్న వ్యాధుల్లో 18 నుంచి 22 శాతం గుండె జబ్బులకు సంబంధించినవి అని, మరణాలు కూడా దీని కారణంగా జరుగుతున్నాయన్నారు. దీనికోసం విస్తృతంగా గుండె జబ్బులపై అవగాహన కల్పించడం, ప్రజలను ఆదుకోవడం కోసం క్యాథ్ ల్యాబ్ లను పటిష్ట పరచడం చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో కొత్తగా ఒంగోలు, కడపలో క్యాథ్ ల్యాబ్ లను ప్రారంభించడం జరిగిందని, గత 15 నెలలుగా 1 లక్ష 42 వేల మందికి డా.ఎన్టీఆర్ వైద్య సేవ కింద గుండె జబ్బులకు సంబంధించిన వ్యాధులకు చికిత్స అందించడం జరిగిందని, దానికోసం 1 వెయ్యి 4 కోట్ల రూపాయలను ఖర్చు చేయడం జరిగిందన్నారు. మరీ ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం సహకారంతో గోల్డెన్ అవర్ లో ప్రాణాలు పోకుండా ఉండేందుకోసం 175 సి.హెచ్.సిలలో, 54 ఏరియా హాస్పిటల్ లలో, 9 జిల్లా ఆస్పత్రులలో 45 వేల రూపాయలు విలువ చేసే కెనెక్టివ్ ప్లేజ్ అనే ఇంజక్షన్ ని ఉచితంగా అందించడం జరుగుతోందన్నారు. ఎవరైనా గుండె జబ్బులతో వస్తే వారికి గోల్డెన్ అవర్ లో ఇంజక్షన్ ఇవ్వడం ద్వారా వారి ప్రాణాలు పోకుండా ఉండేందుకు అవకాశం ఉందని, ఈ స్టెమీ కార్యక్రమం ద్వారా రాష్ట్రంలో 15 నెలలుగా ప్రారంభించిన నాటి నుండి 3,450 మంది ప్రాణాలను గోల్డెన్ అవర్ లో కాపాడడం జరిగిందని, ఇది కూటమి ప్రభుత్వానికి ప్రజల ఆరోగ్యం మీద ఉన్న చిత్తశుద్ధి అని అన్నారు. ఇంజక్షన్ల మీద ఏడు కోట్ల రూపాయలు ఖర్చు పెట్టడం జరిగిందన్నారు. గత ఏడాది కిందట అనంతపురం సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో ఇంట్రా వ్యాస్కులర్ అల్ట్రా సౌండ్ ని కియా వారి సహకారంతో అధునాతన ఎక్విప్మెంట్ ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇక్కడి కార్డియాలజీ విభాగం 100 ఐ వి యు ఎస్ గైడెడ్ యాంజియోప్లాస్టీలు (ఇంటర్ వాస్కులర్ అల్ట్రా సౌండ్ ), 500 యాంజియోప్లాస్టీలు మరియు 1400 యాంజియోగ్రామ్లు పేద ప్రజల కోసం ఎస్ ఎస్ హెచ్ కార్ల్యాబ్, అనంతపురంలో విజయవంతంగా పూర్తిచేసిందన్నారు. ఇందుకు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి సిబ్బందికి, కార్డియాలజిస్ట్ డా.సుభాష్ చంద్రబోస్ ని, అసోసియేట్ ప్రొఫెసర్లను మంత్రి అభినందించారు. ఏ ప్రభుత్వ ఆసుపత్రిలో కూడా, జిజిహెచ్ లో, అతి ప్రతిష్టాత్మకమైన ఎయిమ్స్ లో గాని ఇటువంటి అధునాతనమైన పరికరాలు లేవని, ఇంత అధునాతన సర్జరీలు ఇంతవరకు చేయలేదని, అటువంటిది అనంతపురం సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో ఈ సర్జరీలు జరుగుతున్నాయని, ఇక్కడ ఒక్కొక్కటి 8 నుంచి 9 లక్షల ఖరీదైన ఐ వి యూఎస్ గైడెడ్ యాంజియోప్లాస్టీలు చేయడం జరిగిందన్నారు. పేదలకు నాణ్యమైన, ఖరీదైన వైద్యాన్ని ఉచితంగా అందించే ప్రయత్నం జిజిహెచ్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ద్వారా జరిగిందని, ఇందుకు వారిని ప్రత్యేకంగా అభినందిస్తున్నామన్నారు. ఆసుపత్రులలో క్యాన్సర్ వ్యవస్థను మెరుగు పరిచే కార్యక్రమం మొదలుపెట్టామన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ మాట్లాడుతూ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి అభివృద్ధికి జిల్లా యంత్రాంగం నుంచి అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు. అనంతరం మంత్రి, జిల్లా కలెక్టర్ లను జిజిహెచ్ సూపరింటెండెంట్, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి డిప్యూటీ సూపరింటెండెంట్, అడ్మినిస్ట్రేటర్ తదితరులు శాలువా కప్పి సన్మానించారు.ఈ కార్యక్రమంలో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ కార్డియాలజిస్ట్ డా.సుభాష్ చంద్రబోస్, డిసిహెచ్ఎస్, డాక్టర్లు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీలను పరిష్కరించాలి : జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్





అనంతపురం కలెక్టరేట్, సూర్య వాస్తవం, సెప్టెంబర్ 29 : అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో సోమవారంనిర్వహించిన ప్రజా సమస్యలపరిష్కార వేదిక(పి.జి.ఆర్.ఎస్)కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ మండలాల నుంచి వివిధ్ రకాల సమస్యలతో వచ్చిన అర్జీదారుల నుండి జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ అర్జీలను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ తో పాటు అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో పాల్గొన్న అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్, జిల్లా రెవెన్యూ అధికారి ఏ.మలోల, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు మల్లికార్జున, ఆనంద్, రామ్మోహన్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారిఉమామహేశ్వరమ్మ, ఆయాశాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి 325 అర్జీలను జిల్లా కలెక్టర్ స్వీకరించడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీలను బియాండ్ ఎస్-ఎల్ఎలోకి వెళ్లకుండాపరిష్కరించాలని ఆదేశించారు. కింది స్థాయి అధికారుల వద్ద బియాండ్ ఎస్ఎల్ఎలోకి వెళ్లకుండా చూసుకోవాలన్నారు. ప్రత్యేక దృష్టి సారించి అడ్వర్స్ న్యూస్‌లకు నిజాయితీగా ఉంటే అడ్వర్స్ పంపించాలని, ఈ యాక్టివిటీ ప్రతిరోజు జరగాలన్నారు. ఆయా శాఖల జిల్లా అధికారులు తపాల్‌లను ఈ ఆఫీస్‌లో చూడడం మొదలు పెట్టాలన్నారు. స్వచ్ఛత హి సేవ కార్యక్రమం కింద హెల్త్యాంపులను నిర్వహించాలని, ఆయా శాఖల జిల్లా అధికారులు డిపిఓ, జిల్లా పరిషత్సీఈవోలకు ఈ విషయమై సహకారం అందించాలని, ఆయా శాఖలక్షేత్రస్థాయి అధికారులు కూడా ఈకార్యక్రమాల్లో పాల్గొనాలన్నారు. సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్ కింద విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నెల రోజులపాటు చేపట్టాలని, క్యాలెండర్ ప్రకారం కార్యక్రమాలు నిర్వహించాలని, ఇం దుకు సంబంధించి క్షేత్రస్థాయి సిబ్బందికి తగిన సూచనలు ఆయా శాఖల జిల్లా అధికారులు అందించాలన్నారు. మం డల, గ్రామ స్థాయిలో కూడా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని,క్షేత్రస్థాయిలో, గ్రామ స్థాయిలో ప్రజలకు తెలియజేసేందుకు అధికారులకు అవ గాహన ఉండాలని, ప్రతి కార్యాలయంలోనూ జీఎస్టీ హెల్ప్ డెస్క్‌లను ఏర్పాటు చేయాలన్నారు. మొబైల్ యాప్‌లో నియోజకవర్గ ప్రత్యేక అధికారి మానిటర్ వారి పరిధిలో మానిటర్ చేయాలన్నారు. ఆయా శాఖల పరిధిలో చేపట్టా ల్సిన అన్ని కార్యక్రమాలను షెడ్యూల్ చేసుకోవాలని, అందుకు సంబంధించిన వివరాలను ఫోటోగ్రఫీ ప్రూఫ్ తో మొబైల్ యాప్ లో నమోదు చేయాలన్నారు. హౌస్ హోల్డ్ క్యాంపెయిన్‌కి సంబంధించి పోస్టర్స్ రేపటిలోగా సిద్ధం చేయాలన్నారు. పిజిఆర్ఎస్ అర్జీలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆదేశించారు. ముఖ్యంగా ఆడిట్ తప్పనిసరిగా చేయించి నివేదికలను సమర్పించాలన్నారు. చాలా శాఖల్లో పిజిఆర్ఎస్ కుసంబంధించి అర్జీలు పెండింగ్ లో ఉన్నాయని, వాటిని సత్వరమే పరిష్కార మార్గాలు చూపాలని అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు. ప్రతి మాసంలో ఒకసారి ప్రైమరీ సెక్టార్ మరియు సంక్షేమ శాఖలతో సమీక్షా సమావేశం నిర్వహిస్తానని కలెక్టర్ తెలిపారు. సమాచార శాఖ కు ప్రతి శాఖద్వారాఅమలవుతున్న పథకాలు అమలుమరియు కార్యక్రమాల నిర్వహణ వివరాలు ప్రతి నెల 25 తేదీ లోగా షెడ్యూల్ పంపాలని ఆదేశించారు. తద్వారాసమాచార శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలకు విస్తృతంగా సోషియల్ మీడియా తదితర మాధ్యమాల ద్వారా ప్రచారం కల్పించే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆటో బోల్తా పడి యువకుడి మృతి

మదనపల్లె, సూర్య వాస్తవం, సెప్టెంబర్ 29: ఆటో బోల్తా పడిన ఘటనలో యువకుడు దుర్మరణం చెందాడు. ఈ సంఘటన సోమవారం మదనపల్లి మండలంలో జరిగింది. పోలీసుల కథనం మేరకు.. మదన పల్లె పట్టణం, నీరుగట్టువారి పల్లి, చౌడేశ్వరి వీధికి చెందిన నరసయ్య రెడ్డమ్మ దంపతుల కుమారుడు కృష్ణ భగవాన్ (27) టైల్స్ పనిచేస్తూ జీవనంచేసేవాడు. స్నేహితుడితోకలిసిఆటోలో బైపాస్‌రోడ్‌లో వెళ్తుండగా, మార్గమధ్యంలోని సయ్యద్ కార్స్ వద్ద ఆటో అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో కృష్ణ భగవాన్ తీవ్రంగా గాయపడడంతో గమనించిన స్థాని కులు బాధితున్ని 108 లో మదనపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలిం చారు.పరీక్షించిన వైద్యులు అతను అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. ఈ మేరకు తాలూకా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.





# దాడికి పాల్పడిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలి






అన్నమయ్య బ్యూరో, సూర్య వాస్తవం, సెప్టెంబర్ 29: అన్నమయ్య జిల్లా, సుండుపల్లి మండలం, పెద్దినేని కాలువ గ్రామం, రాచపల్లికి చెందిన నరసింహ రాజు ఒక చిన్న పత్రిక పెట్టుకుని హైదరాబాదులో జీవనం సాగిస్తున్నారు. ఆరు నెలల క్రితం తన స్వగ్రామంలో కొందూరు విజయభాస్కర్ రాజు దగ్గర ఒక ఎకరా భూమిని కొనుగోలు చేశాడు. అధికార తెలుగుదేశం పార్టీ నాయకులకు తన ఎకరా భూమిపై కన్ను పడింది. ఆ స్థలం తమకు కావాలని అడిగారని తాను ఇవ్వనని చెప్పానని బాధితుడు మీడియాకు తెలిపాడు. రాజంపేట టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు అత్తవారి స్థలం ఇదని నువ్వు ఎలా కొంటావని నరసింహ రాజును తెలుగుదేశం పార్టీ ఇంచార్జి చమర్తి జగన్మోహన్ రాజు అనుచరులు శివరాం నాయుడు 15 మందిని వెంటబెట్టుకుని వెళ్లి నేడు వారిపై దాడికి పాల్పడ్డాడు. నరసింహ రాజు తన పొలంలో నాటుకున్న జామ చెట్లను దౌర్జన్యంగా పీకేశారు. స్వతహాగా మీడియా పర్సన్ అయిన నరసింహారాజు వీడియోలు, ఫోటోలు తీసేందుకు ప్రయత్నిస్తే తన ఫోన్‌ని లాక్కున్నారు. సర్వేనెంబర్ 457 సబ్ డివిజన్ చేసి 457/1, 2,3 మూడు భాగాలుగా విభజన జరిగింది. 457/ 1లో ఏ, బీ, సీ లుగా సబ్ డివిజన్ అయింది అందులో పాస్ బుక్ లో పేర్కొన్న ప్రకారం వన్‌బిలో ఉన్న ఎకర స్థలం తనదేనని నరసింహారాజు అంటున్నాడు. తనపై జరిగిన దాడిపై చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని నరసింహారాజు తన అనుచరులతో కలిసి జిల్లా ఎస్పీ కార్యాలయాన్ని ఆశ్రయించారు.

## 5న తిరుపతిలో జరిగే కురువ కురుబ సంఘ సమావేశాన్ని విజయవంతం చేయాలి



అన్నమయ్య బ్యూరో, సూర్య వాస్తవం, సెప్టెంబర్ 29: అక్టోబర్ 5న తిరుపతిలో నిర్వహించే కురువ కురుబ సంఘ సమావేశాన్ని విజయవంతం చేయాలని యువ నాయకుడు రవిశంకర్ తెలిపారు. విజయవాడలోని కార్యాలయంలో మంత్రి సరితమ్మను కలిసి ఆమెకు దృశ్యాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా రవిశంకర్ మాట్లాడుతూ ఈనెల 5న తిరుపతిలో నిర్వహించబోయే కురుబ కురువ సంఘం కమిటీ సమావేశాన్ని అందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పలువురిని కోరారు ఆయనతోపాటు పలువురు నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



# వైసిపి డిజిటల్ యాప్ గోడపత్రాల విడుదల

పామిడి, సూర్య వాస్తవం, సెప్టెంబర్ 29: కూటమి ప్రభుత్వ పాలన సూపర్ హిట్ అయిందని సంబరాలు చేసుకోవడం రాష్ట్ర ప్రజల దురదృష్టకరమని వైయస్సార్ పార్టీ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి పెమ్మక. చెన్నకేశవరెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఆయన ఆధ్వర్యంలో వైయస్సార్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తలపెట్టిన వైసిపి డిజిటల్ యాప్ గోడపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూపర్ సిక్స్‌లో భాగంగా ఒక్క పథకం కూడా సంపూర్ణంగా నెరవేర్చలేదని, తల్లికి వందనం డబ్బులు అందరికీ ముట్టక బాధపడుతున్నారని, అలాగే ఫీజు రియంబర్స్మెంట్ డబ్బులు విడుదల చేయకపోవడంతో కళాశాలల యాజమాన్యం విద్యార్థులను పీడిస్తున్నందున ఉన్నత చదువులు మానివేస్తున్నారని, దీనివల్ల రాష్ట్రంలో (డ్రాప్ అవుట్) సంఖ్య పెరుగుతున్నదన్నారు. కేంద్ర ప్రభుత్వానికి తొత్తులై నివాస గృహాలకు స్మార్ట్ విద్యుత్ మీటర్లు అమర్చి ప్రజల నడ్డి విరిచారని, ఏడాది నర పాలలో శాంతి భద్రతలు లోపించి రాష్ట్రవ్యాప్తంగా హత్యలు ఆత్మహత్యలు అత్యాచారాలు మితిమీరడంతో మహిళలకు రక్షణ కరువైందని ప్రభుత్వంపై విరుచుకపడ్డారు. రైతులకు సరిపడు యూరియా రసాయనిక



ఎరువులు మందులు అందించలేక కూటమి సూపర్ డక్ అవుట్ అయిందన్నారు. పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేక రైతులు ఆందోళన చెందుతున్నారని ఆవేదన వ్యక్తపరిచారు. పంట నష్టపరిహారం చెల్లించలేదని మద్యం ఏరులై పారుతున్నదని, ప్రభుత్వ చౌక ధాన్యం ఇతర రాష్ట్రాలకు రవాణాను అలకట్టలేకపోతున్నారని,10 ఏళ్ల కిందట సొంత ఇంటి కళలు నెరవేస్తున్నానని టిడ్కో గృహాలకు నిరుపేద కుటుంబాలతో డిపాజిట్లు కట్టించుకొన్నావు తిరిగి మీప్రభుత్వమే వచ్చినది ఇప్పుడైనా పేదలకు సొంత ఇంటి కలలు నెరవేర్చవచ్చు కదా అని విమర్శనాస్త్రాలు గుప్పించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి వైసిపి నాయకులు కార్యకర్తలు అభిమానులపై దౌర్జన్యాలు అక్రమాలు అన్యాయాలు రౌడీయిజం అరాచకాలు చేస్తూ అక్రమ కేసులు బనాయిస్తూ పీడిస్తున్నారని, వాటన్నిటిని నమోదు కావింపబడేదే వైసిపి డిజిటల్ యాప్ అన్నారు. దీని ఆధారంగా 2029లో మాప్రభుత్వం వచ్చిన తర్వాత ఇంతకు నాలుగింతలు వడ్డీతో సహా చెల్లిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో చెన్నకేశవరెడ్డి దిలీప్ రెడ్డి సునీల్ రెడ్డి పార్వతీశ్వర్ రెడ్డి భాస్కర్ రెడ్డి రామచంద్రారెడ్డి రమణారెడ్డి దామోదర్ రెడ్డి నారాయణస్వామి కృష్ణా నాయక్ ముత్యాలరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, పరదేశిఅనిల్ ఓబులేష్ నాగేష్ యాదవ్ దేవేంద్ర యాదవ్ సల్లు రామచంద్ర సుధాకర్ బూర్గుల శివ సూరి రంగం వెంకటేష్ ఎస్సీ సెల్ ప్రసాద్ మెకానిక్ రామంజి ఎల్లప్ప వెంకట్ వెంకటరాముడు తదితరులు పాల్గొన్నారు.

## కురుబ, కురువ సంఘం గోడపత్రికలు ఆవిష్కరించిన కృష్ణయ్య

అన్నమయ్య బ్యూరో, సూర్య వాస్తవం, సెప్టెంబర్ 29: హైదరాబాద్ ప్రెస్‌క్లబ్లో అక్టోబర్ 12 వ తారీఖున విజయవాడలో ఏపీ కురుబ కురువ సంఘం 10వ వార్షికోత్సవం, సౌత్ ఇండియా ఓ బి సి సెమినార్ గోడపత్రికలను ఆవిష్కరించిన ఎంపి ఆర్ కృష్ణయ్య జబ్బల శ్రీనివాసులు గుజ్జ సత్యం భూపేష్ సాగర్ మణికంఠ రాజేంద్ర మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిఒక్కరూ ఈ కార్యక్రమం విజయవంతం అయ్యేదానికి కృషి చేస్తామని తెలిపారు. ఎంపీని ఘనంగా




సన్మానించారు ఈ కార్యక్రమంలో జబ్బల శ్రీనివాసులు ఏపీ కురుబ కురుమ కురువ సంగం 13 బార్ 2017 సౌత్ ఇండియా ఓ బి సి ప్రెసిడెంట్ ఏపీ షెఫర్డ్ ఇండియా ఇంటర్నేషనల్ అధ్యక్షుడు తదితరులు పాల్గొన్నారు.

# కులగణన, జనగణన చేయాలి

### సిపిఐ జాతీయ కార్యదర్శి కె. రామకృష్ణ డిమాండ్

పుట్టపర్తి, సూర్య వాస్తవం, సెప్టెంబర్ 29: శ్రీ సత్య సాయి సిపిఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో పుట్టపర్తి జిల్లా కేంద్రం నందు జరిగిన కులగణన, జనగణన సభకు సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంకు ముఖ్యఅతిథిగా సిపిఐ జాతీయ కార్యదర్శి కె. రామకృష్ణ, హిందూపురం పార్లమెంటు సభ్యుడు బికె.పార్థసారది, కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు కేటి శ్రీధర్, వైయస్సార్ పార్టీ బీసీ సంఘం నాయకులు రమేష్ గౌడ్, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి. జగదీష్, బీఎస్పీ నాయకులు గోవిందు, మరియు బిసి కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు, ఈ సందర్భంగా సిపిఐ జాతీయ కార్యదర్శి కె. రామకృష్ణ మాట్లాడుతూ బీసీలకు స్థానిక ఎన్నికలలోపు కుల గణన, జన గణన చేపట్టి ఏ కులానికి ఎన్ని సీట్లు తేల్చాలని డిమాండ్ చేశారు, కర్ణాటకలో సిద్ధరామయ్య ప్రభుత్వ అలాగే తెలంగాణ ప్రభుత్వం కుల గణనా జన గణన చేపట్టి బిసీలకు రిజర్వేషన్ కులాలవారీగా చేపట్టారని మన రాష్ట్ర ప్రభుత్వం అలాగే చేసి బీసీలకు తగిన ప్రాధాన్యం స్థానిక మరియు శాసనసభ పార్లమెంట్ స్థానాలలో 50% ఇవ్వాలని డిమాండ్ చేశారు. బీసీలలో 143 కులాలు ఉన్నాయని వాటిలో కొన్ని కులాలు సర్పంచ్ పదవి కూడా ఇంతవరకు రాని కులాలు ఉన్నాయని వారికి ఆ కులాల జనాభా నిష్పత్తిని బట్టి సీట్లు




కేటాయించాలని కోరుతూ ఈరోజు కుల గణన, జనగణన నిర్వహించారని తెలిపారు, ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కాటమయ్య, జింక చలపతి, చేతి వృత్తిదారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి లింగమయ్య, పుట్టపర్తి నియోజకవర్గం కార్యదర్శి ఆంజనేయులు, హిందూపురం కార్యదర్శి కనిశెట్టిపల్లి వినోద్ కుమార్, ధర్మవరం కార్యదర్శి మధు, కదిరి కార్యదర్శి పవన్, కనగానపల్లి మహాదేవ్, బాలస్వామి, కదిరప్ప, ఏఐటీయూసీ జిల్లా కోశాధికారి బాబు, ఏఐవైఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి కమల్ భాష, ఏఐటీయూసీ హిందూపురం నాయకులు సురేష్, శ్రీనివాసులు, ముత్యాలప్ప, నౌషాద్, అన్సార్, ఏఐవైఎఫ్ హిందూపురం అధ్యక్షులు ఫైరోజ్, కార్యదర్శి జిలాన్, కోశాధికారి జిలాన్ ఖాన్ ఉపాధ్యక్షుడు మోహన్, లింగప్ప, తదితరులు పాల్గొన్నారు.



### కొత్తచెరువులో రూ.2 కోట్లతో

# రోడ్డు విస్తరణ పనులకు శ్రీకారం

- భూమి పూజ చేసిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి



పుట్టపర్తి, సూర్య వాస్తవం, సెప్టెంబర్ 29 : శ్రీ సత్య సాయి జిల్లా పుట్టపర్తి నియోజకవర్గ పరిధిలోని కొత్తచెరువు మండలంలో ప్రధాన రహదారి అయిన పుట్టపర్తి ధర్మవరం రోడ్డు రాకపోకులకు తీవ్ర అంతరాయం ఏర్పడడంతో ప్రజలు వాహనదారులు ట్రాఫిక్ ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని కొత్తచెరువు ప్రజలు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, దృష్టికి తీసుకురావడంతో స్పందించిన ఎమ్మెల్యే ప్రభుత్వంతో చర్చించి రెండు కోట్ల రూపాయల నిధులను మంజూరు చేయించి తక్షణమే పనులు చేపట్టాలని టెంకాయ కొట్టి భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించి రోడ్డు వైండింగ్ పనులకు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి శ్రీకారం చుట్టారు, ఈ కార్యక్రమంలో కొత్తచెరువు మండల కన్వీనర్ రామకృష్ణ, రాష్ట్ర టిడిపి నాయకులు సాలక్క గారి శ్రీనివాసులు, మహిళా నాయకురాలు మాధవి, భాగ్య, మాజీ సర్పంచ్ మాణిక్యం బాబా, కొత్తచెరువు చెరువు సంఘం అధ్యక్షులు నవీన్ కుమార్, మరియు మండల నాయకులు కార్యకర్తలు మహిళలు అధికారులు పాల్గొన్నారు.

### మహిళలు, చిన్నారుల రక్షణే

# పోలీసుల మొదటి కర్తవ్యం

- పోక్సో కేసులను పోలీస్ శాఖ సీరియస్‌గా తీసుకుంటుంది
- ముద్దాయిలను జైలుకు పంపి శిక్షలు పడే విధంగా చర్యలు
- జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ ఐపీఎస్



పుట్టపర్తి, సూర్య వాస్తవం, సెప్టెంబర్ 29: మహిళలు చిన్నారులు రక్షణే మొదటి కర్తవ్యంగా పోలీసులు పనిచేస్తున్నారని పోక్సో కేసులలో వ్యవహారంలో పోలీస్ శాఖ సీరియస్ గా తీసుకుంటూ బాధితుల నుండి ఫిర్యాదు అందిన వెంటనే, కేసులు కట్టి ముద్దాయిలను జైలుకు పంపుతున్నా మని జిల్లా ఎస్పీ ఎస్ సతీష్‌కుమార్ ఐపీఎస్ తెలియజేశారు. జూన్ 2024 సంవత్సరం నుండి సెప్టెంబర్ 2025 వరకు 110 కేసులు నమోదుకాగా, అందులో 79 పోక్సో కేసులు కాగా, మిగిలిన 31 కేసుల మిస్సింగ్ కేసులుగా నమోదు కాబడి తరువాత పోక్సో కేసులుగా మార్చడం జరిగిందన్నారు, రామగిరి మండలం లో పోక్సో కేసుకు సంబంధించిన సంఘటనలో గత రెండు సంవత్సరాల నుండి జరుగుతూ వస్తుందని ఈ కేసును పోలీసులే బయటకు తీసి ఇందులో ముద్దాయిలందరినీ జైలుకు పంపడం జరిగిందన్నారు. అంతేగాక పోక్సో కేసులలో కొన్ని బాల్యవివాహాలను గుర్తించిచర్యలు తీసుకోవడంతోపాటు, జిల్లావ్యాప్తంగా బాల్యవివాహాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. ప్రస్తుతం పోలీసులు న్యాయం చేస్తారని నమ్మకంతోనే బాధితులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేయడం జరుగుతుందని పోక్సో కేసుల విషయంలో అసత్య ప్రచారాలు చేయడం సరికాదని సూచించారు.

## ఓపెన్ స్కూల్ దరఖాస్తుకు గడువు పెంపు

- జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ సుబ్రహ్మణ్యం



అన్నమయ్య బ్యూరో, సూర్య వాస్తవం, సెప్టెంబర్ 29: ఓపెన్ స్కూల్ ద్వారా పదవ తరగతి, ఇంటర్మీడియట్ కోర్సులలో 2025-26 సంవత్సరానికి గాను ప్రవేశాలకు అక్టోబర్ 31 వ తేదీ వరకు 200 రూపాయలు అపరాధ రుసుముతో అవకాశం కల్పించబడిందని అన్నమయ్య జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ కే.సుబ్రహ్మణ్యం సోమవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. 14 సంవత్సరాల వయస్సు నిండిన వారు పదవ తరగతిలో ప్రవేశం పొందవచ్చని,అలాగే 10 వ తరగతి పూర్తి చేసిన వారు ఇంటర్మీడియట్లో ప్రవేశం పొందవచ్చునన్నారు. ఓపెన్ స్కూల్ ద్వారా ప్రవేశం పొందినవారు సెలవు దినాలలో నిర్వహించే తరగతులకు హాజరు కావాలన్నారు. పై తరగతులలో అడ్మిషన్ పొందిన వెంటనే దరఖాస్తులో మీరు పెట్టిన అడ్రస్ కు నేరుగా బుక్స్ ఇంటికి పంపబడతాయన్నారు. రెగ్యులర్ కోర్సు ద్వారా వచ్చే సర్టిఫికెట్స్ కు ఎంత విలువ ఉంటుందో ఓపెన్ స్కూల్ సర్టిఫికెట్స్ కూడా అంతే విలువ ఉంటుందన్నారు. వీటి ద్వారా పొందిన సర్టిఫికెట్స్ తో డిగ్రీ,ఇంజనీరింగ్,మెడిసిన్ తదితర కోర్సులు పూర్తి చేసి ప్రభుత్వ ఉద్యోగాలు కూడా పొందవచ్చునని అన్నమయ్య జిల్లా ఓపెన్ స్కూల్ జిల్లా కో ఆర్డినేటర్ కొండూరు శ్రీనివాసరాజు తెలియజేశారు.



# నియోజకవర్గ అభివృద్ధికి సహకరించండి

## జిల్లా నూతన కలెక్టర్, ఎస్పీలకు ఎమ్మెల్యే పరిటాల సునీత విజ్ఞప్తి

పుట్టపర్తి, సూర్య వాస్తవం, సెప్టెంబర్ 29: రాప్తాడు నియోజక వర్గ అభివృద్ధికి సహకరించాలని శ్రీ సత్యసాయి జిల్లా నూతన కలెక్టర్ శ్యాం ప్రసాద్, ఐఏఎస్ జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఐపీఎస్‌లకు ఎమ్మెల్యే పరిటాల సునీత విజ్ఞప్తి చేశారు. సోమ వారం పుట్టపర్తికి వచ్చిన ఎమ్మెల్యే సునీత కలెక్టర్ ను గౌరవ పూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందజేసి జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టినందుకు శుభాకాంక్షలు తెలిపారు. రాప్తాడు నియోజకవర్గ పరిస్థితుల గురించి కలెక్టర్ కు వివరించారు. నియోజకవర్గ అభివృద్ధికి మీ సహకారం అవసరమని వివరించారు. మరోవైపు జిల్లా పోలీస్ కార్యాలయానికి వెళ్లి ఎస్పీ సతీష్ కుమార్ ను కలిశారు. రాప్తాడు నియోజకవర్గంలో శాంతి భద్రతల గురించి చర్చించారు. మూడు మండలాల పరిధిలో గతంలో జరిగిన పరిణామాల్ని వివరించారు. శాంతి భద్రతల పరంగా తాము పూర్తిగా సహకారం అందిస్తామన్నారు. నియోజకవర్గంలో శాంతియుత వాతావరణం ఉండాలన్నదే తమ లక్ష్యమని ఎమ్మెల్యే సునీత తెలిపారు.



## పరుగు పోటీలో రాజేష్‌కు గోల్డ్ మెడల్





గుంతకల్, సూర్య వాస్తవం, సెప్టెంబర్ 29: ఆంధ్రప్రదేశ్ స్టేట్ జూనియర్ ఇంటర్ డిస్టిక్ అథ్లెటిక్‌లో గుంటూరు లో నిర్వహించిన 60 మీటర్ల పరుగు పోటీల్లో గుంతకల్‌కు చెందిన టి.రాజేష్ మొదటి స్థానంలో నిలిచి గోల్డ్ మెడల్ సాధించాడు. ఈ సందర్భంగా గుంతకల్ లో పండుగ వాతావరణం నెలకొంది ఈ క్రమంలో కోచ్, బంధువులు, స్నేహితులు రాజేష్‌కు అభినందనలు తెలియజేశారు.

## సిపిఎం కాలనీలో అన్ని సౌకర్యాలు కల్పించాలి

- ఎంపీడీవో కమలా బాయికి వినతిపత్రం అందజేసిన కాలనీవాసులు



గోరంట్ల, సూర్య వాస్తవం, సెప్టెంబర్ 29: మండలంలోని పాలసముద్రం క్రాస్ లోని సిపిఎం కాలనీలో నీళ్లు , కరెంటు సౌకర్యం కల్పించాలని లేనిపక్షంలో రాబోవు 15 రోజుల తర్వాత తమ కార్యాలయం వద్ద రిలే దీక్షలు చేపడతామని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు వెంకట లక్ష్మమ్మ అధ్యక్షతన మండల అభివృద్ధి అధికారి వారికి వినతి పత్రం సమర్పించారు,ఈ సందర్భంగా జిల్లా కమిటీ సభ్యులు స్వర్ణలత మాట్లాడుతూ గోరంట్ల మండల పరిధిలోని పాలసముద్రం క్రాస్ నందు సిపిఎం కాలనీలో సుమారు150 కుటుంబాల పేదలు నివాసాలు ఏర్పాటు చేసుకొని గత 5 సంవత్సరాల నుండి జీవనం చేస్తున్నారు. వీరందరూ దళితులు , మైనారిటీ , బీసీ వర్గాలకు చెందిన రోజువారి కూలీ పనులు చేసుకుని జీవనం మీద ఆధారపడి ఉన్నారు. కాలనీలో నీటి సౌకర్యంతో పాటు కరెంటు సౌకర్యం ఇవ్వాలని గతంలో అనేకమార్లు తమరితోపాటు విద్యుత్ అధికారులకు విజ్ఞప్తి చేసిన పరిష్కారం చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రోజువారీగా డబ్బులు పెట్టి నీళ్లు కొనే దుస్థితి , కరెంటు లేక బాలింతలు, గర్భవతులు , వృద్ధులు , చిన్న పిల్లలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎంపిడిఓ కమలా భాయి దృష్టికి తెలిపారు. విషపు పురుగులు , పాములతో ప్రాణ భయం తో ఉన్నారు , ఆదుకోవాలని డిమాండ్ చేశారు, అనంతరం చట్టం ప్రకారం పేదలకు కనీస వసతులు , ఉపాధి కల్పించాల్సింది ప్రభుత్వ బాధ్యత. కరెంటు , నీళ్లు సౌకర్యం కల్పించడంలో కాలయాపన చేయడమంటే పేదలను , కష్టజీవులను మోసం చేయడంతో పాటు అవమానపరచడం, ఇప్పటికైనా తమరు బాధ్యత వహించి పేదల నివాసం ఉన్న సిపిఎం కాలనీ నందు కరెంటు నీళ్లు సౌకర్యం కోసం అవసరమైన చర్యలు కోసం సంబంధిత అధికారులకు ఆదేశించాలని లేనిపక్షంలో రాబోవు 15 రోజుల తర్వాత 150 పేదల కుటుంబాలు తమ కార్యాలయం వద్ద నిరసన దీక్ష చేపడతాయని ఎంపిడిఓకి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు పెద్దన్న, ఇళ్ల స్థలాల సాధన కమిటీ నాయకులు అంజలి, ఆంజనేయులు, ముత్యాలప్ప, బడిగి వెంకటరాముడు, లోకేష్, ప్రదీప్, మణి, ప్యారిమా, లక్ష్మీదేవి, లక్ష్మీనరసమ్మ, రామాంజనమ్మ, వెంకటమ్మ, రామచంద్రప్ప, తోనేపల్లి రామాంజ నేయులు, మహమ్మద్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

## సరస్వతీ దేవిగా పోలేరమ్మ దర్శనం



నాయుడుపేట, సూర్య వాస్తవం, సెప్టెంబర్ 29: నాయుడుపేట గ్రామ దేవత పోలేరమ్మ ఆలయంలో విజయదశమిని పురస్కరించుకుని సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ,సూళ్లూరుపేట నియోజక వర్గ ఇంచార్జ్ నెలవల సుబ్రమణ్యం ఆదేశాల మేరకు దేవస్థాన కార్యనిర్వహణ అధికారి ముసునూరి రవికృష్ణ,ఆలయ కమిటీ చైర్మన్ నానబాల సుబ్బారావు ఆధ్వర్యంలో నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సోమవారం శ్రీ పోలేరమ్మ అమ్మవారు శ్రీ సరస్వతి దేవి అలంకరణలో దర్శనమిచ్చారు. అనంతరం శ్రీ పోలేరమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేలాది మంది భక్తులు అమ్మవారిని దర్శించుకుని,తమ కోర్కెలు తీర్చమని వేడుకొన్నారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.

# పిజిఆర్ఎస్ అర్జీలకు సకాలంలో పరిష్కారం చూపాలి

## జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్- అర్జీదారులకు స్నాక్స్, వాటర్ బాటిల్, టీ సౌకర్యాలను కల్పించిన జిల్లా కలెక్టర్





అన్నమయ్య బ్యూరో, సూర్య వాస్తవం, సెప్టెంబర్ 29: పిజిఆర్ఎస్ అర్జీలకు సకాలంలో,నాణ్యతతో పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం రాయచోటి కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసెల్ సిస్టం- పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అందిన ప్రజల సమస్యలను అత్యంత ప్రాధాన్యతతో బాధ్యతగా పరిష్కరించాలన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయం కూడా ఫిర్యాదుల పరిష్కారం పై నేరుగా పర్యవేక్షణ చేయడం జరుగుతోందన్నారు. ప్రతి సమస్యను మరియు ప్రజల నుంచి వచ్చే ఫీడ్ బ్యాక్ ను ప్రభుత్వం సీరియస్ గా పరిశీలిస్తుందని, కాబట్టి అధికారులందరూ ప్రాధాన్యతగా ఫిర్యాదులను నూరు శాతం పరిష్కరించాలన్నారు. ఇప్పటికే పెండింగ్లో ఉన్న బియాండ్ ఎస్ఎల్ఏ దరఖాస్తులపై వెంటనే చర్యలు తీసుకుని పరిష్కరించాలన్నారు. సమస్యను పట్టుకొని పరిష్కారం కోసం ఎంతో ప్రయాసతో ప్రజలు అధికారుల వద్దకు వస్తారని, వారి సమస్యను సావధానంగా వినాలన్నారు. సమస్య ఏమిటి, దానిని ఎలా పరిష్కరించాలన్న విషయాలపై అధికారులకు అవగాహన ఉండాలని, చిత్తశుద్ధితో ప్రజల సమస్యలను నాణ్యతగా పరిష్కరించాలని పేర్కొన్నారు. అనంతరం వివిధ సమస్యలతో వచ్చిన ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.

**ఆనందం వ్యక్తం చేసిన అర్జీదారులు**

ఎన్నో వ్యయ ప్రయాసలతో, సుదూర ప్రాంతాల నుంచి జిల్లా కేంద్రం రాయచోటికి వచ్చిన అర్జీదారులకు జిల్లా కలెక్టర్ స్నాక్స్, వాటర్ బాటిల్, టీ సౌకర్యాలను కల్పించారు. అర్జీదారులు ఈసౌకర్యాలను వినియోగించుకొని ఆనందం వ్యక్తం చేశారు.

**ప్రజల నుండి అందిన కొన్ని విజ్ఞప్తులు**

గాలివీడు మండలం గోరం చెరువు గ్రామానికి చెందిన అన్నయ్య తాను గోకుల్ షెడ్ కట్టించాలని కొంత నగదు ప్రభుత్వం వారు ఇచ్చారని మిగిలిన మొత్తం నగదును తనకు ఇప్పించవలసిందిగా జిల్లా కలెక్టర్ కు విన్నవించుకున్నారు. రాయచోటి మండలం చెన్నముక్కపల్లి గ్రామానికి చెందిన సుకన్య తనకు ఎన్టీఆర్ హౌసింగ్ ఇంటి పథకం కింద స్థలము మంజూరైనది గాని ఇల్లు కట్టుకోవడానికి నగదు అందడం లేదని తనకు ఇల్లు కట్టుకోవడానికి నగదు అందేలా చూడగలరని జిల్లా కలెక్టర్ కు విన్నవించుకున్నారు. గాలివీడు మండలం నూలివీడు గ్రామానికి చెందిన కాంతమ్మ తన భర్త చనిపోయాడని కుటుంబ పోషణ కష్టంగా ఉందని తనకు పింఛను ఇప్పించవలసిందిగా కలెక్టర్‌కు విన్నవించుకున్నారు. సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, డిఆర్ఓ మధుసూదనరావు, రాయచోటి ఆర్డీవో శ్రీనివాస్, వివిధశాఖల ధికారులు పాల్గొన్నారు.

# సత్యసాయి బాబా శత జయంతి వేడుకలను ప్రతిష్టాత్మకంగా నిర్వహిద్దాం

## శత జయంతి ఉత్సవాల్లో భాగంగా రూ.12 కోట్లతో పుట్టపర్తిలో రోడ్లు వీధిలైట్ల తాగునీటి మరమ్మతులకు భూమి పూజ

## పుట్టపర్తిని దేశంలోనే ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దడమే ధ్యేయం: ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి





పుట్టపర్తి, సూర్య వాస్తవం, సెప్టెంబర్ 29: బాబా తన ఆధ్యాత్మికత బోధనలతో ప్రపంచ మానవాళికి సత్యధర్మ శాంతి ప్రేమలను తెలియజేశారని. పుట్టపర్తి కేంద్రంగా ప్రపంచ ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రంగా విరాజిల్లుతుందంటే బాబా చూపిన మార్గమేనని.. సత్య సాయి బాబా శత జయంతి వేడుకలు సమీపిస్తున్న తరుణంలో బాబా జయంతి వేడుకలకు పలు ప్రముఖులు విఐపి లు వివిఐపీలు దేశ విదేశీ భక్తులు రానున్న తరుణంలో ముమ్మరంగా ఏర్పాట్లను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, సత్య సాయి జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్, సత్య సాయి సెంటర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రష్టి ఆర్జే రత్నాకర్, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ప్రారంభించారు. ప్రభుత్వం బాబా జయంతి వేడుకలను రాష్ట్ర పండుగగా ప్రకటించిన సందర్భంగా పుట్టపర్తిలో 12కోట్లతో విలువైన పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. దేశ విదేశాల నుంచి పెద్ద సంఖ్యలో సత్య సాయి బాబా శత జయంతి వేడుకలకు తరలివచ్చే సత్యసాయి భక్తులకు ఎటువంటి ఆటంకాలు లేకుండా అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, అధికారులను ఆదేశించారు. ఇందులో భాగంగా వెస్ట్ గేట్ నుంచి వడ్డీ వంక వరకు రోడ్డు మరమ్మతు పనులకు భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సత్యసాయి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నుంచి నాలుగు లైన్ల రోడ్డు మరమ్మత్తు పనులకు భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు.పుట్టపర్తి ఎమ్మార్వో ఆఫీస్ నుంచి హాస్పటల్ వరకు రోడ్డు మరమ్మతు పనులకు శ్రీకారం చుట్టారు. పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని పలు సిసి రోడ్లు నిర్మాణాలకు భూమి పూజ త్రాగునీటి సమస్య నివారణకై నూతన బోర్ పురవీధుల్లో ఎక్కడే గాని వీధిలైట్ల సమస్య తలెత్తకూడదని నూతన వీధిలైట్లు వంటి అభివృద్ధి పనులకు టెంకాయ కొట్టి ప్రారంభించారు. పట్టణంలో ఎక్కడా చెత్త కనిపించకుండా పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు,శత జయంతి ఉత్సవాల నిర్వహణ మరియు ఏర్పాట్లను పర్యవేక్షించడానికి త్వరలోనే ఒక మంత్రుల కమిటీని ప్రభుత్వం నియమించ బోతున్నట్లు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తెలిపారు. ఈ బృహత్తర వేడుకలను దిగ్విజయం చేయడానికి అన్ని ప్రభుత్వ శాఖలు పూర్తి సమన్వయంతో పని చేయాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి స్పష్టం చేశారు. పుట్టపర్తిని దేశంలోనే ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దేందుకు అన్ని విధాల కృషి చేస్తామని పుట్టపర్తి అభివృద్ధి కొరకు అధికారులు ప్రజలు పుర ప్రముఖులు రాజకీయ నాయకులు సమన్వయంతో పనిచేయాలని అప్పుడే పుట్టపర్తిని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడానికి వీలు పడుతుందని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, తెలియజేశారు, ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, సత్య సాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రష్టి ఆర్ జె రత్నాకర్, జిల్లా కార్యదర్శి సాంకోట ఆదినారాయణ, మున్సిపల్ చైర్మన్ ఓబుళపతి, మాజీ చైర్మన్లు బీసీ గంగన్న, బెస్త చలపతి, 20వ వార్డు కౌన్సిలర్ రత్నప్ప, మున్సిపల్ కమిషనర్ క్రాంతి, డి ఈ నరసింహమూర్తి, మరియు పుర ప్రముఖులు అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

# సూపర్ జీఎస్టీ ఫలాలు ప్రజలందరికీ అందించాలి : మున్సిపల్ కమిషనర్ షేక్.ఫజులుల్లా





నాయుడుపేట, సూర్య వాస్తవం, సెప్టెంబర్ 29: కేంద్ర ప్రభుత్వం విప్లవాత్మకంగా తీసుకొచ్చిన జిఎస్టీ 2.0 ఫలాలు ప్రజలందరికీ అందించాలని నాయుడుపేట మున్సిపల్ కమిషనర్ షేక్ ఫజులుల్లా అన్నారు. సోమవారం నాయుడుపేట మున్సిపల్ కమిషనర్ షేక్ ఫజులుల్లా ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో సూపర్ జిఎస్టి,సూపర్ సేవింగ్స్ పై నాయుడుపేట పట్టణంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం కమిషనర్ షేక్ ఫజులుల్లా తహసిల్దార్ రాజేంద్ర, కమర్షియల్ టాక్స్ అధికారులు రమణయ్య ప్రవీణ్ కుమార్ లు సూపర్ జిఎస్టి 2.0 అవగాహన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిఎస్టీ తగ్గింపు వలన 90శాతం వస్తువులు ధరలు తగ్గి ప్రజలకు అందుబాటులోకి వచ్చినట్లు చెప్పారు.ప్రజల కొనుగోలు శక్తి కూడా పెరుగుతుందన్నారు.జిఎస్టీ 2.0 వలన తగ్గిన ధరల వివరాలను ప్రజలందరికీ తెలిసేలా అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని జిఎస్టీ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ ఉరుకుందమ్మ, మున్సిపల్ సిబ్బంది,సచివాలయ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.


# 'కాంతార: చాప్టర్ 1'కి ఆటంకాలు కల్పించవద్దు



రిషబ్ శెట్టి కథానాయకుడిగా నటించి, దర్శకత్వం వహించిన 'కాంతార : చాప్టర్ 1' సినిమా టికెట్ ధరల పెంపునకు ఏపీ ప్రభుత్వం సానుకూలంగా నిర్ణయం తీసుకుంది. తెలుగు సినిమాలకు కర్ణాటకలో ఆటంకాలు కల్పిస్తున్నారని, ఈ తరుణంలో అక్కడి చిత్రాలకు ఇక్కడ టికెట్ ధరలు పెంచడం ఎంత వరకు సమంజసం అంటూ తెలుగు సినీ వర్గాల నుంచి ఏపీ ప్రభుత్వానికి అభ్యంతరాలు వచ్చాయి. కర్ణాటకలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి: తెలుగు సినీ వర్గాలు విడుదల సమయంలో తెలుగు సినిమాలకు కర్ణాటక రాష్ట్రంలో పలు ఆటంకాలు ఎదురవుతున్నాయి. మన చిత్రాలకు టికెట్ ధరల పెంపు విషయంలో అక్కడి రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా ఉండటంలేదు. అదే విధంగా తెలుగు సినిమా అనే ఉద్దేశంతో సినిమా పోస్టర్లు, బ్యానర్లు కూడా తొలగించే చర్యలకు కొందరు దిగుతున్నా, కన్నడ సినీ పరిశ్రమ నుంచి స్పందన రావడం లేదు. ఎన్.టి.ఆర్., రామ్ చరణ్ నటించిన 'ఆర్.ఆర్.ఆర్.' సినిమా విషయంలో కూడా అక్కడ తరతమ బేధాలు చూపిన విషయాన్ని ప్రస్తావిస్తూ 'గేమ్ ఛేంజర్, హరిహర వీరమల్లు', తాజాగా 'ఓ.జి.' విషయంలో చోటు చేసుకున్న పరిణామాలను తెలుగు సినీ వర్గాలు ప్రస్తావించాయి.

అక్కడ తెలుగు సినిమాకు టికెట్ ధరల విషయంలో హైకోర్టుకు కూడా వెళ్లారని తెలిపాయి. ఈ నేపథ్యంలో కన్నడ చిత్రాలకు టికెట్ ధర పెంపుపై ముందుకు వెళ్ళే విషయంలో పునరాలోచన చేయాలని కోరాయి. ఈ అంశంపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందిస్తూ, 'కర్నాటకలో పరిణామాలను దృష్టిలో ఉంచుకొని అక్కడి చిత్రాలకు ఇక్కడ ప్రోత్సాహం ఇవ్వడం ఆపవద్దు. కళ అనేది మనసుల్ని కలపాలి%ా% విడదీయకూడదు అనేది వాస్తవాన్ని దృష్టిలో ఉంచుకుందాం. మంచి మనసుతో, జాతీయ భావనలతో ఆలోచనలు చేయాలి. కన్నడ కంఠీరవ డా.రాజ్ కుమార్ కాలం నుంచి ఇప్పటి కిచ్చా సుదీప్, ఉపేంద్ర, శివరాజ్ కుమార్, రిషబ్ శెట్టి వరకూ అందరినీ తెలుగు ప్రేక్షకులు ఆదరిస్తున్నారు. సోదరభావంతో ఉన్నాం. మన సినిమాకు వ్యాపారపరంగా ఎదురవుతున్న ఇబ్బందుల్ని రెండు భాషల ఫిల్మ్ ఛాంబర్స్ కూర్చొని మాట్లాడుకోవాలి. అప్పుడు ప్రభుత్వపరంగా మనమూ మాట్లాడదాం. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళతాను. కర్ణాటకలో ఎదురైన పరిణామాలను దృష్టిలో పెట్టుకొని 'కాంతారా ఛాప్టర్ 1'కి ఆటంకాలు కల్పించవద్దు' అన్నారు.

# ఆ.. దుష్ట శక్తిని ఎదుర్కొనే 'రాజా సాబ్'



అగ్ర కథానాయకుడు ప్రభాస్ నటిస్తున్న చిత్రం 'రాజా సాబ్'. మారుతి దర్శకత్వంలో పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మిస్తోంది. ఈ మూవీ ట్రైలర్‌ను సోమవారం సాయంత్రం మేకర్స్ రిలీజ్ చేశారు. 'ఈ ట్రైలర్ కోసం ప్రభాస్ ఫ్యాన్స్, మూవీ లవర్స్ ఎంతగానో ఎదురుచూస్తున్నారు. వారి వెయిటింగ్‌కు తెరదించుతూ అన్ని కమర్షియల్ ఎలిమెంట్స్‌తో మా 'రాజా సాబ్' ట్రైలర్ పండుగ ఫీస్ట్‌ను అందిస్తూ రిలీజైంది. ఫన్, ఫియర్‌తో పాటు వింటేజ్ ప్రభాస్‌ను అల్ట్రా స్టైలిష్‌గా చూపించిన ట్రైలర్ ఆకట్టుకుంటోంది. ప్రభాస్‌ను ఒక హిప్నాటిస్ట్ ఓ భారీ హవేలీలోకి తీసుకెళ్తడంతో ట్రైలర్ ప్రారంభమవుతుంది. అక్కడ అనూహ్య ఘటనలు చోటు చేసుకుంటాయి. దానికి కారణం తాత (సంజయ్ దత్). సైకలాజికల్‌గా అన్ని విద్యలు తెలిసి, ప్రేతాత్మలను నియంత్రిస్తూ బ్రెయిన్‌తో గేమ్ ఆడుకునే ఆ తాత శక్తిని ఎదుర్కోవడం అసాధ్యం. 'అభీ దేఖ్ లీజియో%ా%' అంటూ ఆ దుష్టశక్తిని ఎదుర్కొనేందుకు రాజా సాబ్‌గా హవేలీలోకి అడుగుపెడతాడు ప్రభాస్.

ఆ తర్వాత ఏం జరిగింది అనేది ట్రైలర్‌లో ఆసక్తికరంగా చూపించారు. డైరెక్టర్ మారుతి తను ప్రామిస్ చేసినట్లే రొమాంటిక్ హర్రర్ కామెడీ జోనర్‌లో వింటేజ్ ప్రభాస్‌తో ఒక ఫుల్‌మీల్స్ లాంటి మూవీని హెూల్ సమ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా రూపొందించినట్లు ట్రైలర్ ప్రూవ్ చేస్తోంది. వచ్చే సంక్రాంతి పండగ సందర్భంగా జనవరి 9న వరల్డ్ వైడ్‌గా ఈ సినిమా థియేట్రికల్ రిలీజ్‌కు రాబోతోంది అని చిత్ర యూనిట్ తెలిపింది. నిధి అగర్వాల్, మాళవిక మోహనన్, రిద్ధి కుమార్, సంజయ్ దత్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి ఎడిటింగ్ - కోటగిరి వెంకటేశ్వరరావు, సినిమాటోగ్రఫీ - కార్తీక్ పళని, మ్యూజిక్ - తమన్, ఫైట్ మాస్టర్ - రామ్ లక్ష్మణ్, కింగ్ సోలొమన్, ప్రొడక్షన్ డిజైనర్ - రాజీవన్, క్రియేటివ్ ప్రొడ్యూసర్ - ఎస్ కేఎన్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ - టీజీ కృతి ప్రసాద్, కో ప్రొడ్యూసర్ - వివేక్ కూచిభొట్ల, ప్రొడ్యూసర్ - టీజీ విశ్వప్రసాద్, రచన, దర్శకత్వం - మారుతి.

# ఘనంగా 'హైలెస్సో' ప్రారంభం

సుడిగాలి సుధీర్ హీరోగా ఓ కొత్త సినిమా రూపొందనుంది. ప్రసన్న కుమార్ కోట దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని వజ్ర వారాహి సినిమాస్ బ్యానర్‌పై శివ చెర్రీ, రవికిరణ్ నిర్మిస్తున్నారు. ఇది వారి బ్యానర్‌లో ప్రొడక్షన్ నెం. 1. గ్రామీణ నేపథ్యంతో రూపొందుతున్న ఈ చిత్రంలో శివాజీ విలన్‌గా కనిపించబోతున్నారు. ఈ చిత్రానికి 'హైలెస్సో' అనే టైటిల్ పెట్టారు. ఈ సినిమా ప్రారంభోత్సవ వేడుక ఘనంగా జరిగింది. హీరో నిఖిల్ టైటిల్‌ను లాంచ్ చేశారు. నిర్మాత బన్నీ వాసు స్క్రిప్ట్ అందజేశారు. దర్శకులు వశిష్ట, చందూ మొండేటి, మెహర్ రమేశ్ కెమెరాను ఆన్ చేయగా, ముహూర్తపు షాట్‌కు వి.వి.వినాయక్ క్లాప్ కొట్టారు. దర్శకుడు ప్రసన్న కుమార్ స్వయంగా యాక్షన్ చెప్పారు.

ఈ సినిమాలో నటాషా సింగ్, నక్ష శరణ్ హీరోయిన్లుగా నటిస్తుండగా, కన్నడ నటి అక్షర గౌడ కీలక పాత్రలో కనిపించనున్నారు. మొట్ట రాజేంద్రన్, గెటప్ శ్రీను, బెవర దుహిత శరణ్య ముఖ్యమైన పాత్రలు పోషిస్తున్నారు. తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం భాషల్లో



ఈ సినిమా విడుదల కానుంది. ఈ చిత్రానికి నిర్మాతలు: శివ చెర్రీ %-% రవికిరణ్, దర్శకత్వం: ప్రసన్న కుమార్ కోట, సంగీతం: అనుదీప్ దేవ్, డీఓపీ : సుజాత సిద్దార్థ్, ఎడిటర్: ఛోటా కె ప్రసాద్, ప్రొడక్షన్ డిజైనర్: బ్రహ్మ కడలి, సాహిత్యం: రామజోగయ్య శాస్త్రి, రచయిత: చింతా శ్రీనివాస్, లైన్ ప్రొడ్యూసర్: ఉదయ్ నందిపాటి.

# సర్‌ప్రైజ్ చేసే 'థామా'

ఆయుష్మాన్ ఖురానా, రష్మిక హీరో, హీరోయిన్స్‌గా తెరకెక్కిన సినిమా 'థామా'. హర్రర్ కామెడీగా రూపొందిన ఈ సినిమాకి ఆదిత్యా సర్పోత్దార్ దర్శకత్వం వహించారు. పరేష్ రావల్, నవాజుద్దీన్ సిద్ధిఖీ కీలక పాత్రలు పోషించారు. మాడాక్ ఫిల్మ్స్ సమర్పణలో దినేష్ విజన్, అమర్ కౌశిక్ నిర్మించారు. ఈ మూవీ అక్టోబర్ 21న విడుదల కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ హైదరాబాద్‌లో నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో హీరో ఆయుష్మాన్ ఖురానా మాట్లాడుతూ, 'మాడాక్ ఫిల్మ్స్ హర్రర్ కామెడీ యూనివర్స్‌లో వస్తున్న నెక్స్ట్ చాప్టర్ 'థామా'. బేతాళ్‌కి హెడ్ థామా. రష్మికతో కలిసి నటించడం చాలా ఆనందంగా ఉంది. ఈ సినిమా కాన్సెప్ట్ ఆడియన్స్‌ని అలరిస్తుంది. ఫస్ట్ టైం యాక్షన్ చేశాను. ఇలాంటి క్యారెక్టర్ చేయడం నాకు చాలా కొత్తగా అనిపించింది' అని తెలిపారు. 'ఇందులో కథకు చాలా ప్రాధాన్యత ఉంటుంది. పర్ఫార్మెన్స్‌లు అమేజింగ్‌గా ఉంటాయి. ఈ యూనివర్స్‌కి ఆడియన్స్ నుంచి చాలా మంచి ఆదరణ ఉంది. ప్రతి సినిమాకి ఒక కొత్త క్యారెక్టర్ చేయాలని ప్రయత్నిస్తుంటాను. ఈ సినిమాతో కూడా ఆడియన్స్‌ని సర్‌ప్రైజ్ చేస్తానని భావిస్తున్నాను. ఈ సినిమా మిమ్మల్ని కచ్చితంగా ఎంటర్‌టైన్ చేస్తుందనే నమ్మకం ఉంది' అని హీరోయిన్ రష్మిక మందన చెప్పారు.



# పొలిటికల్ గేమ్!

**- ఆసియా కప్ ట్రోఫీ ప్రదాన వేడుక వివాదాస్పదం - నక్వీ చేతుల మీదుగా స్వీకరణకు సూర్యసేన నిరాకరణ - ప్రపంచ క్రికెట్ మునుపెన్నడూ చూడని అరుదైన ఘటన**



క్రికెట్‌ను జెంటిల్‌మెన్ గేమ్‌గా అభివర్ణిస్తారు. ఆదివారం దుబాయ్ లో భారత్, పాకిస్తాన్ ఆసియా కప్ ఫైనల్ అనంతరం ట్రోఫీ ప్రదాన వేడుక తతంగం చూసిన వారు క్రికెట్‌ను జెంటిల్‌మెన్ ఆటగా ఏమాత్రం అంగీకరించరు. దౌత్య పరంగా ఫలించని దోస్తీని ఆటలతో అందిపుచ్చుకోవాలి. కానీ భారత్, పాకిస్తాన్ అంశంలో ఆటలు వైరానికి మరింత ఆజ్యం పోస్తున్నాయి. క్రికెట్‌లో పొలిటికల్ గేమ్ ఇరు దేశాలకు ఇటువంటి వాతావరణం ఏమాత్రం మేలు చేయదు.

**అర్ధరాత్రి హైడ్రామా**

ఆసియా కప్ 2025 ఫైనల్ అనంతరం మునుపెన్నడూ చూడని హైడ్రామా నడిచింది. ఉత్కంఠభరిత ఫైనల్లో 5 వికెట్ల తేడాతో గెలుపొందిన భారత్.. రికార్డు స్థాయిలో 9వ సారి సొంతం చేసుకుంది. టీమ్ ఇండియా విజయ సంబురాల్లో మునిగిపోగా.. పాకిస్తాన్ క్రికెటర్లు గ్రౌండ్‌ను వదిలి డ్రెస్సింగ్‌రూమ్‌కు చేరారు. సాధారణంగా మ్యాచ్ ముగిసిన 30 నిమిషాల్లోపు బహుమతి ప్రదానోత్సవం ఆరంభం అవుతుంది. ఆదివారం దుబాయ్ లో అందుకు భిన్నంగా జరిగింది. పాకిస్తాన్ క్రికెటర్లు డ్రెస్సింగ్‌రూమ్ నుంచి బయటకు రాలేదు. ముగింపు వేడుకల ఏర్పాట్లు మైదానంలో ముందుకు సాగలేదు.

ఆసియా క్రికెట్ కౌన్సిల్ (ఏసీసీ) అధ్యక్షుడు మోషిన్ నక్వీ. ఇతడు పాకిస్తాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) చైర్మెన్‌గా కొనసాగుతూ.. ఆ దేశ ప్రభుత్వంలో మంత్రిగా పని చేస్తున్నారు. పొరుగు దేశంతో ద్వైపాక్షిక సంబంధాలు అత్యంత క్షీణ దశకు చేరిన వేళ.. పాక్ మంత్రి నుంచి ఆసియా కప్ టైటిల్ స్వీకరించమని భారత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్, భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) ఏసీసీ అధికారులకు సమాచారం అందించారు.

మరోవైపు ఏసీసీ అధ్యక్షుడి హెూదాలో విజేతలకు ట్రోఫీ, నగదు బహుమతి సహా వ్యక్తిగత మెడల్స్ నేనే అందిస్తానని మోషిన్ నక్వీ పట్టుబట్టాడు. ప్రోటోకాల్ ప్రకారం నక్వీకి ఆ అధికారం ఉన్నప్పటికీ.. పరిస్థితులకు అనుగుణంగా నిర్ణయం తీసుకోలేదు. యుఏఈ, శ్రీలంక క్రికెట్ బోర్డు ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు. ఆ ఇద్దరిలో ఎవరు ట్రోఫీ అందించినా స్వీకరించేందుకు భారత్ సిద్ధంగా ఉంది. కానీ నక్వీ అందుకు సమ్మతించలేదు. ఇదే సమయంలో భారత్ సైతం ససేమిరా అనేసింది. మ్యాచ్ ముగిసిన తర్వాత గంటకు పైగా అభిమానులు స్టేడియంలో నిరీక్షించారు. ఆఖరుకు నక్వీ, ఇతర ఏసీసీ ప్రతినిధులు పాక్ క్రికెటర్లకు నగదు బహుమతి అందించారు. భారత క్రికెటర్లు అభిషేక్ శర్మ, కుల్‌దీప్ యాదవ్‌లు మ్యాన్ ఆఫ్ ది టోర్నమెంట్, మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ పురస్కారాలను అందుకున్నారు. ఈ సమయంలో వేదికపై నక్వీ ఉన్నప్పటికీ.. అతడితో కరచాలనం చేయలేదు, అతడి వైపు కన్నెత్తి చూడలేదు. పాక్ కెప్టెన్ సల్మాన్ ప్రైజ్‌మనీ చెక్ అందుకోగానే.. వ్యాఖ్యాత సైమన్ డల్ ముగింపు వేడుక ముగిసిందని వెల్లడించాడు. భారత్ ఈ రోజు ట్రోఫీ, మెడల్స్ తీసుకోవటం లేదని ఏసీసీకి సమాచారం ఇచ్చారని తెలిపాడు.

**మా ట్రోఫీ మాకివ్వాలె**

భారత క్రికెటర్లు ఆసియా కప్ ట్రోఫీ, మెడల్స్ నిరాకరించటంతో%ా% ఏసీసీ ప్రెసిడెంట్ మోషిన్ నక్వీ మరింత దిగజారాడు!. ఆసియా కప్ ట్రోఫీని గ్రౌండ్ నుంచి నేరుగా హెూటల్‌లో తన గదికి పంపించాడు. వ్యక్తిగత మెడల్స్‌ను సైతం తనతో పాటు హెూటల్ రూమ్‌కు పట్టుకెళ్లాడు. భారత్ ట్రోఫీ నక్వీ నుంచి స్వీకరణకే నిరాకరించింది కానీ టైటిల్‌ను కాదు. ఎవరు చేతుల మీదుగా కాకపోయినా.. డ్రెస్సింగ్‌రూమ్‌లో అధికారులు అందించినా సరిపోయేది. కానీ నక్వీ ఆ పని చేయలేదు. వివాదం మరింత ముదిరేలా వ్యవహరించాడు. నక్వీ చర్యలను కెప్టెన్ సూర్యకుమార్, బీసీసీఐ కార్యదర్శి దేవాజిత్ సైకియా తప్పుబట్టారు. 'ఆసియా కప్ ట్రోఫీ భారత్ హక్కు. టైటిల్, మెడల్స్ వీలైనంత త్వరగా భారత్‌కు చేరుకోవాలి' అని ఏసీసీతో సైకియా అన్నాడు. నక్వీ వ్యవహారంపై నవంబర్‌లో జరిగే ఐసీసీ సమావేశంలో లేవనెత్తుతామని, అవసరమైతే ఏసీసీ అధ్యక్ష పీఠం నుంచి దింపుతామని బోర్డు వర్గాలు అంటున్నాయి.

**కరచాలనంతో మొదలై..!**

ఆసియా కప్ ఆరంభం ముంగిట జరిగిన కెప్టెన్ల సమావేశంలో ఏసీసీ అధ్యక్షుడు మోషిన్ నక్వీతో సూర్యకుమార్ యాదవ్ కరచాలనం చేశాడు. ఒకే టేబుల్‌పై కూర్చుని అతడితో భోజనం సైతం చేశాడు. ఈ వీడియోలు సోషల్ మీడియాలో కనిపిస్తున్నాయి. కెప్టెన్ల సమావేశంలో సూర్య కరచాలనం ఇవ్వటం సోషల్ మీడియాలో ట్రోల్స్‌కు కారణమైంది. దీంతో భారత జట్టు, బీసీసీఐ టోర్నీలో పాక్ క్రికెటర్లతో కరచాలనం ఇవ్వకూడదనే నిర్ణయం తీసుకున్నాయి. పాక్‌తో ఆడిన మూడు మ్యాచుల్లోనూ ఇరు జట్ల క్రికెటర్లు కరచాలనం చేసుకోలేదు. ప్రపంచ క్రికెట్‌లో ఇదీ ఓ అరుదైన ఘటనే అని చెప్పాలి. తొలి మ్యాచ్ సాఫీగానే సాగినా.. సూపర్4లో ఉద్రిక్తతలు ముదిరాయి. ఫైనల్లో వివాదం ముదిరి పాకాన పడింది. పహల్గాం ఉగ్రదాడి తర్వాత ఆసియా కప్‌లో పాకిస్తాన్‌తో ఆడటంపై స్వదేశంలో విమర్శలు వచ్చాయి. ఆసియా కప్‌ను భారత క్రికెట్ బోర్డే యుఏఈలో నిర్వహించింది. అందుకు కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. రాజకీయ ప్రేరేపిత అంశాలు ముడిపడగా జెంటిల్‌మెన్ గేమ్ కాస్త పొలిటికల్ గేమ్‌గా మారింది.

## ముగిసిన బ్లాక్‌హాక్స్ వాలీబాల్ లీగ్




**హైదరాబాద్:** హైదరాబాద్ బ్లాక్‌హాక్స్ వర్సిటీ వాలీబాల్ లీగ్‌లో సిల్వర్ వోక్స్, డిపిఎస్ నాచారం జట్లు చాంపియన్లుగా నిలిచాయి. ఆరు వారాల పాటు సాగిన స్కూల్ లీగ్ సోమవారం యూసుఫ్‌గూడలోని ఇండోర్ స్టేడియంలో ఫైనల్స్‌తో ముగిసింది. బాలికల విభాగం ఫైనల్లో సిల్వర్ వోక్స్ 3-0తో చిరెక్ ఇంటర్నేషనల్ స్కూల్‌పై ఘన విజయం సాధించింది. బాలుర విభాగం ఫైనల్లో ది గాడియం స్కూల్‌పై 3-1తో డిపిఎస్ నాచారం గెలుపొందింది. ప్రొఫెషనల్ స్థాయి నైపుణ్యాలు ప్రదర్శించిన విజేతలను హైదరాబాద్ బ్లాక్‌హాక్స్ యజమానికి అభిషేక్ రెడ్డి కంకణాల అభినందించారు.

# వృద్ధాశ్రమం పేరుతో రూ.కోట్ల భూమి హాంఫట్



- ఇప్పటికే రెవిన్యూ ఉన్నతాధికారుల పరిశీలన
- కోడై కూస్తున్న పలు పత్రికలు



అన్నమయ్య బ్యూరో, సూర్య వాస్తవం, సెప్టెంబర్ 29: రాజంపేట మండలంలోని బ్రాహ్మణపల్లె రెవిన్యూ గ్రామంలో, గల కోట్ల రూపాయలు విలువ చేసే ప్రభుత్వం భూమిని ఒక వ్యక్తి 'వృద్ధాశ్రమం' అనే ముసుగులో ఒకే కుటుంబం లో ముగ్గురు పేరు తో తాను ఎవరి దగ్గర నుంచి కొనుగోలు చేశాను అంటూహల్చల్ చేస్తూ, నకిలీ పాస్‌బుక్‌లు మరియు నకిలీ డాక్యుమెంట్ల ఆధారంగా సబ్ డివిజన్ కానీ ప్రభుత్వ ని సబ్ డివిజన్ కానీ పరిధిలోని భూమిలో విద్యుత్ శాఖ అధికారులను మోసం చేసి, ఓల్డ్ ఏజ్ హెూం (వృద్ధాశ్రమానికి) పోలానికి విద్యుత్ కనెక్షన్ పొందినట్లు ఆరోపణలు వెలుగులోకి వచ్చాయి.సమాజంలో ఇలాంటి కేటు గాళ్ళు వల్లన మంచి కార్యక్రమం ని చేసే వారికి కూడ ఇలాం టి వారి వల్లన చెడ్డ పేరు వస్తుంది అని వారి సామాజిక వర్గం కి చెందిన పెద్దలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఈ వ్యవహారం , ప్రభుత్వ అధికారులు మరియు విద్యుత్ శాఖను నమ్మించి, నకిలీ పత్రాల ద్వారా వ్యవసాయ భూమిని వృద్ధాశ్రమంగా చూపిస్తూ విద్యుత్ కనెక్షన్ పొందారు.వృద్ధాశ్రమం నామంలో విద్యుత్ కనెక్షన్ లభించడం వల్ల ప్రభుత్వానికి ఆదాయం తగ్గడమే కాక, ఇలాంటి వాటిని ఈ కేటు గాళ్ళు తమ అనుభవం లో ఉన్నట్టు చూపించి చట్టం నుండి తప్పించు కొన్ని విలువ కలిగిన భూమిని తమ వశం చేసికోవాడానికి వేసిన పన్నాగం అన్ని విమర్శలు వస్తున్నాయి ఈ వ్యవహారం గురించి ఇన్వెస్టిగేషన్, విద్యుత్ శాఖ అధికారులు వివరంగా విచారణ చేయాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.నకిలీ డాక్యుమెంట్లతో విద్యుత్ కనెక్షన్ పొందిన విషయాన్ని ప్రభుత్వ సబ్ డివిజన్ స్థాయి అధికారులు ఇంకా పరిశీలిస్తున్నారు, కావున శాఖ ఒక విచారణ కమిటీని నియమించి దీని మీద సమగ్ర విచారణ చేపించాలని ,పలువురు అంటున్నారు ఈ విషయం మీద రాజంపేట విధ్యుత్ ఏ డి ఈ సురేంద్ర ని వివరణ కోరగా విచారణ చేసి అక్రమ విధ్యుత్ కనెక్షన్ ని తొలగిస్తామని తెలిపారుఅడ్డా దారిలో పొంది తప్పుదారి పట్టిన విద్యుత్ కనెక్షన్‌ను వెంటనే రద్దు చేయాలని, ఈ వ్యవహారంపైలోతుగా దర్యాప్తు జరపాలని స్థానిక ప్రజల నుండి ప్రధాన డిమాండ్ ఉంది.. అధికారిక వ్యవస్థలు నిజానిజాలు తెలుసుకుని ఇలాంటి ల్యాండ్ మాఫియా వ్యక్తులు మీద తగిన చర్యలు తీసుకోవాలని పలువురుకోరుతున్నారు







# స్వర్ణముఖి నదిలో ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలి





నాయుడుపేట, సూర్య వాస్తవం, సెప్టెంబర్ 29: నాయుడుపేట మండలంలోని చిగురుపాడు గ్రామం వద్ద స్వర్ణముఖి నదిలో నిత్యం వందలాది ట్రాక్టర్లతో అక్రమార్కుల నిర్వహిస్తున్న ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలని ఆ గ్రామ ప్రజలు సోమవారం సూళ్లూరుపేట ఆర్డీవో కిరణ్మయి, నాయుడుపేట తహసిల్దార్ ఎం రాజేంద్రలకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ గ్రామం పక్కనే స్వర్ణముఖి నదిలో ధనార్జనే ధ్యేయంగా ఎంచుకున్న కొందరు అక్రమార్కులు నిత్యం వందలాది డాక్టర్లతో ఇసుకను ఎలాంటి అనుమతులు లేకుండా తరలించకపోతున్నా రని ఆవేదన వ్యక్తం చేశారు.స్వర్ణముఖి నదిలో ఉన్న గ్రామానికి సంబంధించిన స్మశాన వాటికను సైతం ధ్వంసం చేస్తూ ఇసుకను తరలిస్తున్నారని తెలిపారు.స్మశాన వాటికలో ఇసుకను లోడి వేస్తుండడంతో పార్థివ దేహాలు బయటపడి చిద్రంగా తయారవుతున్నా యని ఆవేదన వ్యక్తం చేశారు.అలాగే ఇసుక తరలించడం వల్ల భూగర్భ జలాలు అడగంటి పోయి తాగు, సాగునీటి ఎద్దడి ఏర్పడుతుందని అన్నారు.ఇసుక అక్రమ రవాణా దారులపై చర్యలు తీసుకొని ఇసుక అక్రమ రవాణా నాకు అడ్డుకట్ట వేయాలని వారు కోరారు.



## ఐదుగురు పేకాటరాయుళ్ల అరెస్ట్

మదనపల్లె, సూర్య వాస్తవం, సెప్టెంబర్ 29: మదనపల్లె ఒకటవ పట్టణ పోలీసులు సోమవారం రాత్రి పేకాట స్థావరంపై దాడులు తెరపి ఐదు మంది జూదరులను అరెస్టు చేశారు. అరెస్టుకు సంబంధించి వన్ టౌన్ సీఐ మహమ్మద్ రఫీ తెలిపిన వివరాల మేరకు.. స్థానిక బుగ్గ కాలువలో పెద్ద ఎత్తున పేకాట ఆడుతున్నట్లు ముందస్తు సమాచారం డిఎస్పీ మహేంద్రకు అందిందన్నారు. డి.ఎస్.పి ఆదేశాలతో వెంటనే సిబ్బందితో వెళ్లి పేకాట స్థావరంపై దాడులు జరిపి ఐదుగురిని అదుపులోకి తీసుకున్న మన్నారు. పట్టుబడిన పేకాట రాయుళ్ల వద్ద 17,950 నగదును సీజ్ చేసి, ఐదు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. వారిపైన ఏపీ గేమింగ్ ఆక్ట్ కింద కేసు నమోదు చేసి అరెస్టు చేశామని సీఐ తెలిపారు.



# కూటమి ప్రభుత్వంతోనే గ్రామీణాభివృద్ధి

- రూ.కోటి 94 లక్షలతో పీహెచ్సీకి భూమిపూజచేసిన మంత్రి సవిత
- వైసీపీ నాయకులు.. గాలికూతలు మానుకోండి





పుట్టపర్తి, సూర్య వాస్తవం, సెప్టెంబర్ 29: కూటమి ప్రభుత్వంతోనే గ్రామీణాభివృద్ధి సాధ్యమని మంత్రి సవిత తెలిపారు. పరిగి మండలంలోని ఊటుకూరు గ్రామంలో 1కోటి 94 లక్షల రూపాయాల నిధులతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు స్థానిక అధికారులు, నాయకులతో కలిసి భూమి పూజ చేశారు,ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ఆరోగ్యకేంద్రం భవనం లేకపోవడంతో పూర్తిస్థాయిలో వైద్యులు అందుబాటులో ఉన్నా దాదాపు 25వేల మంది ప్రజలు పీహెచ్సీ పరిధిలో ఉన్నారు. వీరికి అద్దె భవనాల్లో మందుల కొరతతో ఇబ్బందులు పడుతుండేవారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 15 నెలల్లో అభివృద్ధి పనుల్లో భాగంగా మండల వ్యాప్తంగా రూ.5కోట్లతో 56 సీసీరోడ్ల పనులు పూర్తిచేశారు. 44 గోకుల్ షెడ్లు, రూ.50లక్షలతో బీసీ హాస్టల్ మరమ్మతులు, సీఎం రిలీఫ్ ఫండ్ రూ.25 లక్షలు, రూ.10లక్షలుఅంగనవాడీలోతాగునీటి కోసం, తిరుమలదేవరపల్లి నుంచి విట్టాపల్లి వరకు రూ.కోటితో బీటీ రోడ్డు పనులు పూర్తిచేశాం. తొందరలోనే మండల వ్యాప్త %శీ%గా శిక్షణ పొందిన 300 మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్లు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. శ్రీరంగరాజులపల్లి చిరకాల కోరిక అయిన పరిగి నుంచి శ్రీరంగరాజులపల్లి వరకు రూ.3.50కోట్లతో రోడ్డు నిర్మాణానికి త్వరలో భూమిపూజ చేసామన్నారు. రూ.3 కోట్ల తో సబ్స్టేషన్ నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. త్వరలో విద్యుత్ శాఖమంత్రితో కలిసి దీనిని ప్రారంభించనున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో రహదారి పనులు పూర్తిచేస్తామన్నారు,

**గాలికూతలు కూసేవారు గ్రామాల్లోకి వెళ్లి చూడండి:** కొంతమంది వైసీపీ నాయకులు పనిగట్టుకుని గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి పనులు లేదంటూ గాలికూతలు కూస్తూ ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని అలాం టివారు స్వయంగా గ్రామాల్లో వెళ్లి కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులు పరిశీలించాలన్నారు. ఇలాంటి గాలికూతలు కూసేవారికి రాబోయే సర్పంచ్ ఎన్నికల్లో మన అభ్యర్థులను గెలిపించి తమ సత్తా చాటుకుంటా మన్నారు. గ్రామంలోని వైసీపీ నాయకులు అభివృద్ధి కోసంముందుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు పెద్ద ఎత్తున కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైసీపీ కార్యకర్తలకు భరోసాగా డిజిటల్ బుక్

- మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య





నాయుడుపేట, సూర్య వాస్తవం, సెప్టెంబర్ 29: కూటమి ప్రభుత్వ అన్యాయానికి గురైన వైఎస్ఆర్సిపి కార్యకర్తలకు అండగా నిలిచి భరోసా కల్పించేందుకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ డిజిటల్ బుక్‌ను ఏర్పాటు చేసిందని మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య అన్నారు.సోమవారం నాయుడుపేట పట్టణంలోని తన క్యాంపు కార్యాలయంలో వైసిపి నాయకులతో కలిసి డిజిటల్ బుక్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య మాట్లాడారు. అన్యాయానికి గురైన కార్యకర్తలు వైఎస్ఆర్సిపి అధినేత జగన్ ప్రవేశపెట్టిన యాప్ లోకి వెళ్లి డిజిటల్ బుక్ లో ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి,వైసీపీ జిల్లా ఉపాధ్యాక్షులు తంబిరెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి,వైసీపీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ కామిరెడ్డి రాజారెడ్డి,వైసీపీ నాయుడుపేట పట్టణ అధ్యక్షులు కలికి మాధవరెడ్డి,వైసిపి నాయుడుపేట మండల అధ్యక్షులు ఒట్టూరు కిషోర్ యాదవ్,నాయుడుపేట మున్సిపల్ చైర్మన్ కటకం దీపిక,మున్సిపల్ వైస్ చైర్మన్ జలదంకి వెంకటకృష్ణ రెడ్డి, నాయుడుపేట ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మి,పెళ్ళకూరు జడ్పిటిసి సభ్యులు నన్నం ప్రిస్కిల్లా, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు చదలవాడ కుమార్, విజయ డైరీ డైరెక్టర్ కట్టా భవాని శంకర్ రెడ్డి, వైసిపి నాయకులు బైనా మల్లికార్జున్ రెడ్డి,పేట చంద్రారెడ్డి, పేర్నాటి పేర్నాటి రాహుల్,అరవ పిరమిడ్ సర్పంచి శంకరయ్య, పలువురు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS , 13-2-819-2 RAMBOW RESIDENCE , RTC BUS STAND ROAD, SRINIVASA NAGAR, ANANTAPURAM, ANDHRAPRADESH-515001, GSTIN : 37AAJF15233N1ZY, TEL: 7672042522.VIJ. ADDRESS : SHEETAL APARTMENT, TF2 DR NO : 30-2-15/IE VIJAYAWADA-10, EDITOR : M.IRSHAD BAIG, CELL : 918500425222 (FOUNDER -N.ARIF ALI )